


తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 2 అక్టోబర్ 2024 | పేజీలు : 20

# ఎవరికి దక్కనుందో?

## వచ్చేసారి మేయర్ పీఠం

- 2025లో హైదరాబాద్
- మేయర్ పీఠం మీద కూర్చునేదెవరు?
- నగరాన్ని రక్షించేవారికే అందలం
- కాంగ్రెస్ నేతలదే ఫస్ట్ కూల్చివేత
- నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు
- రెండు సార్లు హవా చూపించిన బీఆర్ఎస్



చెన్నూరి అన్వేషి
ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

గ్రేటర్ పరిధిలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎన్నికల ప్రచారంలో మాత్రం మూసీ అంశం ఉండాల్సిందే. మూసీ నిర్వాసితులు అని, లేదా మూసీ సుందరీకరణ చేస్తామంటూ ఎన్నికల ప్రచారం సాగుతుంది. లేదా నాలాలాపై నివాసం ఉంటున్న - మిగతా2లో




# సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహులకు శుభవార్త

- ఇదివరకు సర్పంచ్‌గా పోటీ చేయాలి అంటే ఇద్దరు పిల్లలు మించి ఉండకూడదనే నిబంధన ఉండేది.
- ఎంతమంది పిల్లలున్నా కూడా సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి అర్హులు అవుతారని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం

హైదరాబాద్

గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ లాంటి స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి ముగ్గురు బిడ్డలు ఉంటే అనర్హులు అవుతారనే ప్రధానమైన నిబంధన ఉండేది. కానీ సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహుల నుంచి వినతులు పెద్ద ఎత్తున రావడంతో ఈ నిబంధనలకు రేవంత్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో వెసులుబాటు కల్పించారు. ఈ మేరకు సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఇదివరకు సర్పంచ్‌గా పోటీ చేయాలి అంటే ఇద్దరు పిల్లలు మించి ఉండకూడదనే నిబంధన ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ నిబంధనను తొలగిస్తూ ముగ్గురు లేదా ఆపై ఎంతమంది పిల్లలున్నా కూడా - మిగతా3లో

# వచ్చేసారి మేయర్ పీఠం ఎవరికి దక్కనుందో?

-మొదటిపేజీ తరువాయి

బాధితులకు ప్రభుత్వమే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తుందని రకరకాల ప్రచారాలు జరుగుతుంటాయి. అయితే గత రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ మేయర్ పీఠం కైవసం చేసుకుంది. రాష్ట్రంలోనూ ఆ పార్టీ అధికారంలో ఉండటంతో వారి పని మరింత సులువైంది. ఇప్పుడు కాలం మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. దీంతో షెడ్యూల్ ప్రకారం 2025 ఏప్రిల్ లో జరగనున్న గ్రేటర్ ఎన్నికలపై ఈసారి హైడ్రా ఎఫెక్ట్ ఉండనున్నట్లు తెలుస్తోంది. చెరువులు, కుంటలు, నాలాలు సిటీలో ఇబ్బడిముబ్బడిగా కబ్జాకు గురయ్యాయి. దీంతో రేవంత్ రెడ్డి సర్కారు, ఓవైపు హైడ్రాను ఏర్పాటు చేసి అక్రమార్కులపై కొరడా ఝుళిపిస్తోంది. ఖబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నాలాలను తిరిగి ప్రభుత్వ అకౌంట్లోకి జమచేస్తోంది. మూసీ ప్రక్షాళన కోసం మూసీ రివర్ బోర్డుకు పని అప్పగించేసింది. దీంతో గ్రేటర్ ప్రజల్లో ప్రభుత్వానికి మైలేజీ వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**కాంగ్రెస్ నేతలదే ఫస్ట్ కూల్చివేత**

పేదోళ్ల జోలికి కాకుండా మొదట పెద్దోళ్ల ప్రాపర్టీ కూల్చి ప్రజల్లో భరోసా కల్పిస్తోంది ప్రభుత్వం, హైడ్రా. ఇందుకు ఉదాహరణగా కేంద్ర మాజీ మంత్రి పల్లరాజు, సినీ నటుడు అక్కినేని నాగార్జున లాంటి బడాబాబుల బిల్డింగులు హైడ్రా దెబ్బకు నేలమట్టమయ్యాయి. దీంతో హైడ్రాను గ్రేటర్ వాసులు బలంగా విశ్వసిస్తున్నట్లు అర్థమవుతోంది.

**నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు**

ఇక వేలాది సంఖ్యలో ఉన్న మూసీ నివాసితులు, నాలాలపై నివాసం ఉంటున్న పేద మధ్య తరగతి ప్రజలను అక్కడి నుంచి తరలిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. వాళ్లకు సర్కారు తరుపున డబుల్ బెడ్ రూములను అలాట్ చేస్తోంది. ఇలాంటి చర్యలతోనే మూసీ నదీ చుట్టూ ఉన్న నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, మరోవైపు హైడ్రా ద్వారా ప్రభుత్వ ఆస్తులను, చెరువులను పరిరక్షించుకోవచ్చు అని ముందుకెళ్తోంది రేవంత్ రెడ్డి సర్కారు.

**రెండు సార్లు హవా చూపించిన బీఆర్ఎస్**

ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించి దాదాపు పదేళ్లు గడిచిపోయింది. ఇప్పటికే రెండు సార్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కు రెండు సార్లు ఎన్నికలు జరిగాయి. 2014లో తొలిసారి సొంతంగా సర్కారు ఏర్పాటు చేసిన అప్పటి టీఆర్ఎస్ పార్టీ 2016లో జరిగిన బల్దియా ఎన్నికల్లో విజయదుందుభి మోగించింది. దీంతో హైదరాబాద్ పీఠంపై కూర్చుంది. ఇక రెండోసారి ప్రభుత్వాన్ని నిలబెట్టుకున్న కేసీఆర్ పార్టీ మరోసారి 2020లో బల్దియాపై గులాబీ జెండా ఎగరేసింది. అది ఇది గతం మాట. ఎందుకంటే ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్నది బీఆర్ఎస్ పార్టీ కాదు కదా. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి అధికారం కోసం హోరాహోరీగా తలపడ్డ బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ సునామీ ధాటికి కుప్పకూలింది. కేవలం 39 స్థానాలతో సరిపెట్టుకుంది. అదీ గ్రేటర్ వాసులు ఓట్లు వేస్తేనే. ఈ లెక్కన తెలంగాణ పల్లె ప్రజల్లో కేసీఆర్ పై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు అర్థమవుతోంది. భాగ్యనగరంలో మాత్రమే ఆ పార్టీకి చెప్పుకోదగ్గ సీట్లు వచ్చాయి. మరో విషయం ఏంటంటే కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ పరిధిలో ఖాతా తెరవలేక పోయింది. ఇక్కడ బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అన్నట్లు సాగింది.

**వచ్చేసారి మేయర్ పీఠం ఎవరికి దక్కనుందో?**

2025లో భాగ్యనగరంలో కొత్త మేయర్ రానున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రేటర్ హైదరాబాద్ కు జరిగే మూడో ఎన్నికలు ఇవే కావడం విశేషం. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినందున ఓటర్లు అధికార పార్టీ వైపే మొగ్గుచూపనున్నారు.

సంగతి గత ఎన్నికల్లోనే స్పష్టం అవుతూ వస్తోంది. అయితే ప్రస్తుతం మేయర్ కాంగ్రెస్ పార్టీ లో ఉండటం గమనార్హం. 2014లో రాష్ట్రం ఏర్పడే నాటికే కాంగ్రెస్, ఎంఐఎం పొత్తులో భాగంగా ఈ కూటమిదే మేయర్ పీఠంగా సాగింది. తర్వాత తెలంగాణలో తొలి హైదరాబాద్ మేయర్ గా బొంతు రామ్మోహన్ పదవీ స్వీకరించారు. అనంతరం గద్వాల విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఏర్పాడ్డాక ముచ్చటగా జరగనున్న మూడోసారి ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ అవకాశాలున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధికారంలో ఉండటం, హైడ్రాతో చెరువుల రక్షణ లాంటి అంశాలు హస్తం పార్టీకి పేరు తెస్తోందట. సిటీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా క్రమంగా బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్ గూటికి చేరుతుండటంతో హస్తం బలపడుతోంది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్, కేంద్రంలోని అధికార బీజేపీలు చెప్పుకోదగ్గ సీట్ల కోసం గట్టిగానే ఫైట్ చేయనున్నారని పొలిటికల్ టాక్. మరోవైపు టీజేఎస్ కాంగ్రెస్ పార్టీతో జట్టుకట్టనుంది. ఇక బీజేపీకి తెలుగుదేశం సహకరిస్తుందా లేక సొంతంగా పోటీ చేస్తుందా అనేది తేలాల్సి ఉంది.

# సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహులకు శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి అర్హులు అవుతారని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. ముగ్గురు పిల్లలు ఉండి సర్పంచ్‌గా పోటీ చేయాలి అనే వారికి రేవంత్ ప్రభుత్వం ఊరట కల్పించిందని అన్నారు. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులకు పిల్లల సంఖ్య బెడద తప్పింది. గతంలో ఇద్దరు పిల్లలు ఉన్న వారికి మాత్రమే పోటీ చేసే అవకాశం ఉండేది. ముగ్గురు అంతకన్నా ఎక్కువమంది పిల్లలు ఉంటే పోటీకి అనర్హులు. కానీ, 2019 మున్సిపల్ చట్ట ప్రకారం పిల్లలు ఎంతమంది ఉన్నా ఈ సారి పంచాయతీ ఎన్నికల్లో పోటీకి ఆటంకాలు లేవని రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే అభ్యర్థులకు ఏఏ సందర్భాల్లో ఇందులో మినహాయింపులతో కూడిన వెసులుబాట్లు లభిస్తాయి అన్న విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన వివరణ ఇవ్వాల్సి ఉంది. కాగా, గతంలో పంచాయతీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థికి ముగ్గురు పిల్లల విషయంలో అనర్హతకు సంబంధించిన చట్టం 1994 మే 30 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ తేదీకి ముందు ఎంత మంది పిల్లలున్నా అర్హులవుతారు. చట్టం అమల్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోగా అంటే 1995 మే 29 లోగా మూడో బిడ్డ పుట్టినా అనర్హులు కాకుండా కూడా మినహాయింపు ఉంది. 1995 మే 30 ఆ తర్వాత జన్మించే పిల్లలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. దత్తత తీసుకున్న పిల్లలతో సహా ఇద్దరికి మించినట్లయినా అర్హులే అవుతారు. దత్తతకు సంబంధించిన పిల్లలు అసలు తల్లిదండ్రుల లెక్కలోనే ఉంటారు. ఈ మేరకు 2006లో హైకోర్టు కూడా ఈ తీర్పు ఇచ్చింది. అదే విధంగా అభ్యర్థికి ముగ్గురు పిల్లలు ఉండి ఒకరిని దత్తత ఇచ్చేసినా అనర్హులే అవుతారు. అభ్యర్థి మొదటి భార్య ద్వారా ఇద్దరు పిల్లలను కలిగి రెండో భార్య ద్వారా మరో బిడ్డను జన్మనిస్తే అనర్హుడి



కిందే లెక్క. అయితే మొదటి భార్య ఒక బిడ్డను మాత్రమే జన్మనిస్తే రెండో భార్యకు మాత్రం అనర్హత వర్తించదు. నామినేషన్ వేసే నాటికి ముగ్గురు పిల్లలు ఉండి, పరిశీలన జరిగే రోజుకు అందులో ఒకరు చనిపోయినా కూడా అర్హుడవుతారు. ఇదివరకే ఇద్దరు పిల్లలు కలిగి ఉండి మూడోసారి గర్భం ధరించినా.. అధికారులు పిల్లల లెక్క పరిశీలన కోసం వచ్చే తేదీ నాటికి ఇద్దరే పిల్లలున్నందున అర్హులు అవుతారు. 1995 మే 29 నాటికి ఒక బిడ్డ మాత్రమే ఉండి ఆ తర్వాత ఇద్దరు కవలలు పుట్టినా అర్హుడేఅవుతారు. ఆ తేదీతో నిమిత్తం లేకుండా మొదటి కాన్పులో ఒక బిడ్డ కలిగి తర్వాత కవలలు జన్మించినా అర్హులే అవుతారు. అయితే మొదటి కాన్పులో కవలలు కలిగిన తర్వాత మరో బిడ్డ జన్మనిస్తే అనర్హుడవుతారు. అదే విధంగా ఒకే కాన్పులో ముగ్గురు పుట్టినా పోటీ చేయడానికి అనర్హత వర్తించదు.

## వర్ధమాన్ గ్రూపు ఎండీ ఓస్వాల్‌ను ఏడు కోట్లు మోసం చేసిన సైబర్ నేరగాళ్లు

**న్యూఢిల్లీ:** వర్ధమాన్ గ్రూప్ అధినేత ఎస్పీ ఓస్వాల్‌ను మోసం చేశారు. ఆయన వద్ద నుంచి ఏడు కోట్లు లాగేశారు. సీజేఐ డీవై చంద్రచూడ్ గెటప్‌లో.. ఓ వర్చువల్ ఫేక్ కోర్టురూమ్‌ను తయారు చేసి.. ఎస్పీ ఓస్వాల్‌ను బెదిరించారు. టెక్స్‌టైల్ సంస్థ ఎండీ అయిన ఓస్వాల్.. ఆగస్టు 28, 29వ తేదీల్లో డిజిటల్ చోరీకి గురయ్యారు. పలు అకౌంట్లకు ఏడు కోట్లు బదిలీ చేసేలా ఆయన్ను వత్తిడి చేశారు. అయితే ఆ అకౌంట్లను ఫ్రీజ్ చేసి, వాటి నుంచి సుమారు అయిదు కోట్లు రికవరీ చేశారు. సైబర్ నేరగాళ్లు ఎలా మోసం చేశారన్న విషయాన్ని ఆ వ్యాపారవేత్త వివరించారు. మనీ ల్యాండరింగ్ కేసులో విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని బెదిరిస్తూ.. ఆ సైబర్ గ్యాంగ్ ఆయన వద్ద నుంచి ఏడు కోట్లు వసూల్ చేశారు. మీ పేరుతో కెనరా బ్యాంక్ అకౌంట్ ఉందని, ఆ అకౌంట్ నుంచి ఆర్థిక అక్రమాలు జరిగాయని ఆ గ్యాంగ్ బెదిరించింది. ఆ అకౌంట్‌కు నరేశ్‌గోయల్ కేసుతో లింకు ఉన్నట్లు మోసగాళ్లు బెదిరించినట్లు తెలుస్తోంది. వీడియోకాల్ చేసి ఓ ఫేక్ కోర్టురూమ్‌ను సృష్టించారు. ఆ కోర్టు రూమ్‌లో సీజేఐ చంద్రచూడ్ తన కేసును విచారిస్తున్నట్లు ఫ్రాడ్‌స్టర్లు చూపించారని ఓస్వాల్ తెలిపారు. వాట్సాప్ ద్వారా సీజే ఇచ్చిన ఆదేశాలను పంపించారు. ఆ ఆదేశాల ప్రకారం ఓస్వాల్ వేర్వేరు అకౌంట్లలో ఏడు కోట్లు జమ చేశాడు. నరేశ్ గోయల్ కేసు నుంచి రక్షిస్తామని హామీ ఇస్తూ.. ఫేక్ సుప్రీంకోర్టు ఆదేశాలు తనకు పంపినట్లు ఓస్వాల్ తెలిపారు. ఓస్వాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆగస్టు 31వ తేదీన కేసు నమోదు చేశారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని సైబర్ క్రైం సెంటర్ ద్వారా మూడు అకౌంట్లను సీజ్ చేశారు. వాటి నుంచి 5.25 కోట్లు రికవరీ చేశారు. ఈ నేరం వెనుక అంతరాష్ట్ర గ్యాంగ్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతాను చౌదరీ, ఆనంద్ కుమార్‌ను గౌహతిలో అరెస్టు చేశారు. ఆ ఇద్దరూ వ్యాపారులే. ఈ కేసులో మాస్టర్‌మైండ్, బ్యాంక్ ఉద్యోగి రూమి కాలిటా కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిమ్మి భట్టాచార్య, అలోక్ రంగి, గులామ్ ముర్తాజా, జాకిర్ కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు.

# కళాశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు/అక్టోబర్01 (ప్రజాజ్యోతి)**

జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన విద్యార్థుల సమ్మేళన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో కళాశాల విద్య అత్యంత కీలకమని అన్నారు. భవిష్యత్తుకి పునాదివేసే కళాశాల విద్యను శ్రద్ధతో అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల అభివృద్ధి గతంలో సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించామని గుర్తు చేశారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా కళాశాలను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,వైస్ ఎంపీపీ గంగు రమేష్,మాజీ ఎంపీటీసీ జానా బాయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే క్రిష్ణ, మాజీ సర్పంచ్



శ్రీకాంత్ రెడ్డి,ఎంపీ అశోక్,రాజు గౌడ్,కరుణాకర్ గౌడ్,జింకల రవి,గంగు రాజు,నరబోయిన శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విలువలు కలిగిన జర్నలిజంతో సమాజానికి మేలు

**-టీయుడబ్ల్యూజే అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్**

**శామీర్ పేట్, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)**

విలువలు కలిగిన జర్నలిజంతోనే సమాజం మనుగడ సాధిస్తుందని, మెరుగైన సమాజం కోసం పాత్రికేయులు నిరంతరం కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీయుడబ్ల్యూజే అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు గౌడ్ అన్నారు.మంగళవారం ఉమ్మడి శామీర్ పేట్ మండల మీడియా ప్రెస్ క్లబ్ సమావేశం మండల కేంద్రంలోని ఓ రిసార్ట్స్ లో అధ్యక్షుడు రాజీగళ్ల భూపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా టీయుడబ్ల్యూజే అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేయడంలో పత్రికా రంగం ప్రముఖ పాత్ర వహిస్తోందని, సమాజ మనుగడకు మీడియా రంగం కీలకంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అందించే ఇళ్ల పట్టాల విషయమై పలు విలువైన సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఉమ్మడి శామీర్ పేట మండల విలేకరుల ఇండ్ల పట్టాల దరఖాస్తులు శామీర్ పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూపాల్ ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండల ప్రింట్ మీడియా



ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు డి కృష్ణ, ఉపాధ్యక్షులు బి. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సింగం పవన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, కోశాధికారి క్యాతం రవి, వివిధ పత్రికల పాత్రికేయులు రమేష్,రవీందర్ గౌడ్, భుపేందర్, ప్రభాకర్, రవి గౌడ్, శ్రవణ్, మధు, కార్తిక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రేణుక మాతా అభిషేకం



**కొల్చారం ( ప్రజాజ్యోతి ):**

రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని పాల్వంచ మమత విజయ్ గౌడ్ దంపతులు కోరుకున్నారు. ఆది శక్తి పరాశక్తి అయినా ఎల్లమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాల నిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 40 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ మమత విజయ్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ప్రసన్న చారి శర్మ వేద మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ గౌస్, డా రమేష్, ఏ పి ఓ మహిపాల్ రెడ్డి, మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ ( గజీనీ ) బ్యాంక్ సిబ్బంది రమేష్, బ్రహ్మేశ్వర్ రావు, ప్రభాకర్,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్,సంజీవ్ రావు,శ్రీనివాస్ గౌడ్, రాజగౌడ్, రాజిరెడ్డి, దుర్గపతి,అనిల్, దుర్గ ప్రసాద్ గౌడ్ ,యాదగౌడ్, సత్య నారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎం సహాయ నిధి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 125 - గాజులరామారం డివిజన్ కైసర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీ లకు చెందిన బుట్టి, సంపూర్ణల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బుట్టి తండ్రి జోషెఫ్ (రూ.50,000/-), సంపూర్ణ భర్త పి. వెంకటేశ్వర రెడ్డి (1,10,000/-) లకు మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం లో గల చిత్తారమ్మ దేవి నగర్ లో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు బతకమ్మ వేడుకలలో పాల్గొన్న ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ మరియు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి మాట్లాడుతూ దసరాకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు.

# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు సరికావు

**-ప్రజలు మిమ్మల్ని గెలిపించింది అభివృద్ధి కోసం**
**-ప్రతి పక్షాలపై అబండాలు మోపడం కాదు**
**-మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా హితవు**

కొల్చారం (ప్రజాజ్యోతి )

పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీని కాదని ప్రజలు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు పోతంశెట్టిపల్లి చౌరస్తా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో గౌరీ శంకర్ గుప్తా మాట్లాడుతూ సంగారెడ్డి మెదక్ రహదారిలో గుంతలు పడి నీళ్లు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నా చర్యలు అధికారులు తీసుకొక పోవడం ఏమిటని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రశ్నించిన తీరుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాని ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామని గౌరీ శంకర్ గుప్తా స్పష్టం చేశారు. అభివృద్ధి పట్ల దృష్టి సారించండి తప్ప ప్రతిపక్షాలపై లేని పని అబండాలు మోపి కాలం వెళ్లదీయడం సరికాదని కాంగ్రెస్ పార్టీకి హితవు పలికారు. ఎన్నికల హామీలు ఇచ్చినటువంటి మహిళా జ్యోతి పథకం ద్వారా ప్రతి ఇంటి మహిళకు 2500 రూ,



రైతుబంధు, రుణమాఫీ వంటివి వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రిగా మహిళా శిశు సంక్షేమ శాఖ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సునీత రెడ్డి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సైతం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ కొమ్ముల యాద గౌడ్, మాజీ సర్పంచ్ లు రాజా గౌడ్,యాదగిరి, నాయకులు ముత్యం గారి సంతోష్,కాశినాథ్,సోమా నర్సింలు తదితరులు ఉన్నారు.

# ఖరీఫ్ జిల్లా వ్యాప్తంగా 387 కొనుగోలు కేంద్రాలు






**-క్వింటాలుకు గ్రేడ్ ఏ రకానికి రూ.2320**
**-ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పటిష్ట పర్యవేక్షణకు టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటు**
**-నాణ్యమైన మద్దతు ధర కల్పించడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**
**-రైతులు దళారులు నమ్మి మోసపోవద్దు**
**-ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి**
**-వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి**
**-క్వింటాలుకు సాధారణ రకానికి రూ.2300**
**-కలెక్టరేట్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు 9281103685**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) 01 అక్టోబర్

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఖరీఫ్ సీజన్ (2024-25) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా జిల్లాలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు , వివో లు, టీవీస్ సీఎస్ చైర్మన్లు, సి ఈ ఓ లు, రైస్ మిల్లర్స్ మండల అధ్యక్షులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ఆదేశాల అనుసరిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్యాక్స్, ఐకెపి, మార్కెటింగ్, శాఖల ద్వారా 387 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఐకెపి ద్వారా (101 ) కొనుగోలు కేంద్రాలు, ప్యాక్స్ ద్వారా (267) , డిఎం సివిల్ సప్లై (07) FPO-(12) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు జిల్లాలో సన్న రకం 44,534 హెక్టార్లలో సాగు చేసినట్లు,57,432 హెక్టార్లలో దొడ్డ రకం సాగు చేసినట్లు చెప్పారు .జిల్లాలో 04 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.అక్టోబర్ మూడో వారం నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు 01 లక్ష గన్ని బ్యాగ్స్ అవసరం ఉంటాయని వివరించారు. 109 రైస్ మిల్లులకు గాను 66 మిల్లులను బ్లాక్లిస్టులో పెట్టడం జరిగిందని జిల్లాలో 43 మిల్లులకు మాత్రమే 01 లక్ష 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు వస్తుందని అంచనా వేశామన్నారు. ఇతర జిల్లాలకు 02 లక్షల 54 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించడం జరుగుతుందన్నారు. రవాణా సంబంధించిన విషయంలో సరిపడ వాహనాలను అందుబాటులో పెట్టుకోవాలన్నారు రైతులు కాయకష్టం చేసి అహర్నిశలు కష్టపడి వరి పంటను పండిస్తారని, రైతుకు భరోసా కల్పిస్తూ మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, అన్నారు.ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్ల నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డి ఎం సివిల్ సప్లై హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, డిసిఒ కరుణ, మార్కెటింగ్, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాల వేడుకలు

**-జహీరాబాద్ అరుణ హై స్కూల్**




జహీరాబాద్, అక్టోబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పట్టణ కేంద్రంలో అరుణ హై స్కూల్ లో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మంగళవారం నాడు తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ పురస్కరించు కొని ముందస్తు సంబరాలను అరుణ హై స్కూల్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణలో ఘనంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగకు మొదటి స్థానం ఉంటుందని, తెలంగాణ ప్రజల సంస్కృతి, పండుగలను విద్యార్థులకు తెలియజేయడం కొరకు పాఠశాలలో ప్రతి సంవత్సరం వేడుకలు నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్య యులు అన్నారు. విద్యార్థులు వారి ఉపాధ్యాయురాలతో కలిసి ఆటపాటలతో ఘనంగా పండుగ వాతావరణంలో జరుపు కున్నారు. ఆటపాటల్లో పాల్గొన్న విద్యార్థిని లకు ప్రథమ తృతీయ బహుమతులు అందజేశారు. ముందస్తు బతుకమ్మ సంబరాలకు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా సంబరాలు



పాపన్నపేట,అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):

మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా పేర్కొన్నారు.మంగళవారం పాపన్నపేట పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అమర్చి,సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆడారు.దాండియా పాటలతో కోలాటం ఆడుతూ సందడి చేశారు.అనంతరం బతుకమ్మల ను నిమజ్జనం చేశారు.ఇందులో భాగంగాఉపాధ్యాయులురవి,కృష్ణ,వసుంధర,ఇందిరా,అనురాధ,సునీత,ప్రియాంక,స్రవంతి,నిర్మల,సుజాత,వనజ,శ్వేత,రేణుక,విజయ,పల్లవి,మంజుల,వసంత,దుర్గేశ్వరి,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు మరోసారి ప్రజలను రెచ్చగొడుతున్నారు

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్**



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఫార్మర్ ఫాస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాధగోని చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ కొన్ని యూట్యూబ్ ఛానల్ లు హైడ్రా పై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. హైడ్రా బాధితులను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రెచ్చగొడుతున్నారన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్,భూ నిర్వాసితులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు హరీష్ రావుకు ఏడుపు రాలేదా? అని విమర్శించారు. మల్లన్న సాగర్ కొండపోచమ్మ భూ నిర్వాసితులకు 50% కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అక్రమ కట్టడాల విషయంలో మాజీ సీఎం కేసీఆర్ చేయలేని పని సీఎం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.హైడ్రా విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోదన్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల కష్టాల్లో ఉన్నప్పుడు అండగా దామోదర్ రాజానర్సింహా నిలిచారన్నారు.మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## కాకతీయలో ఘనంగా ముందస్తుగా బతుకమ్మ సంబరాలు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్ లో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు అంభరన్నంటాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉదయం నుంచి తంగేడు పూలు,చామంతి, గులాబీ, గునుగు వివిధ రకాల పూలతో..బతుకమ్మలను పేర్చి, నృత్యాలతో, కోలాటాలతో ,ఆడి పాడారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ మన రాష్ట్ర పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరపడానికి చిన్ననాటి నుండే విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాన్ని అలవర్చుకునే విధంగా తయారు చేయాలన్నారు .అనంతరం కోమటి చెరువు వద్ద ఆడి,పాడి బతుకమ్మలను కోమటిచెరువు వద్ద నిమజ్జనం చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# యాసంగిలో వేరుశనగ సాగుపై రైతులకు అవగాహన

**జగదేవపూర్,అక్టోబర్01(ప్రజాజ్యోతి)**



జగదేవపూర్ మండలం లోని రైతు వేదిక తీగుల్ యందు రైతు సోదరులకు యాసంగి లో వేరుశనగ సాగులో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను హైదరాబాదు నుండి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ రామిరెడ్డి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం వారు శ్రవణ దృశ్యం మాధ్యమం ద్వారా రైతు సోదరులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి రాధిక, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శరణ్య, సమత, భాను ప్రకాష్, ఖలీల్, కృష్ణమూర్తి, కిరణ్ మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి రాధిక గారు మరియు మండల వ్యవసాయ అధికారి వసంతరావు తీగల్ గ్రామంలోని వరి పంటను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుండి ఈనిక దశ వరకు ఉందని ఈ సమయంలో తెల్ల కంకులు రాకుండా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 s.p 2 గ్రా. లేదా ప్రోపినో ఫాస్ 2 మి. లీ లేదా క్లోరాం ట్రానిలిప్రోల్ 20 S.P 0.4 మి. లీ లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే వరిలో ఆకు ముడత నివారణకు క్లోరిపైరిపాస్ 2.5 మి. లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా.లు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని పోటాకు దశలో క్లోరాం ట్రానిలిప్రోల్ 20 S.P 0.4 మి. లీ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 s.p 2 గ్రా.లు లేదా ఫ్లూబెండమైడ్ 20 w.d.g 0.25 గ్రా లేదా ఫ్లూబెండమైడ్ 48 S.P 0.1 మి. లీ లీటర్ నీటి కలిపి చేసుకోవాలని సూచించారు.

# జిల్లా ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :**

తెలంగాణ సంస్కృతి , సాంప్రదాయలకు ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైనా బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు అన్నారు. బతుకమ్మ పండుగా ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు అడపచులు అందరూ కల్సి ఆడే గోప్ప పండగ బతుకమ్మ అని. దేశంలోనే పూలను పూజించి, ప్రకృతి ని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి మన తెలంగాణ లో ఉందన్నారు.. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చాక బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించిందని రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు... కెసిఆర్ గారి నాయకత్వం లో ప్రతి ఏటా తెలంగాణ ప్రభుత్వ బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరల పంపిణి చేశామని గుర్తు చేశారు. ఈ పండుగను ప్రజలందరు వేడుకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకున్నారు.

# అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**-కురుమ సంఘం ఆధ్వర్యంలో చేర్యాలలో భారీ రాస్తారోకో**



**చేర్యాల ప్రజాజ్యోతి :**

కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని కురుమ యువ చైతన్య సమితి కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగి నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమురవెల్లి మండలంలోని ఓ గ్రామంలో బాలికపై లైంగిక దాడి ఘటనకు నిరసనగా మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో గంటపాటు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఆందోళనకారులను శాంతింపజేశారు . ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మీస పార్వతి– సత్యనారాయణ, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, జయ మల్లేశం, నియోజకవర్గ అధ్యక్షులు ఓరుగంటి శంకర్, కేవైసీఎస్ జిల్లా అధ్యక్షుడు గౌడ రాజ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, కేవైసీఎస్ రాష్ట్ర నాయకుడు అందే అశోక్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు రాజు, జంగిలి యాదగిరి, బైకని కమలాకర్, కామల్ల అనిల్ కుమార్, కురుమ సంఘం సీనియర్ జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, బండారి సతీష్, దయ్యాల రాజు, మీస చిన్న సత్యనారాయణ, బండారి సిద్దయ్య, బండారి అంజయ్య, ఏగుర్ల మల్లేశం, ఏగుర్ల ఎల్లయ్య, శేట్టే కొమురయ్య, శిగుళ్ల బీరయ్య, బొప్పనపల్లి కర్ణకర్, మ్యాక యాదగిరి, కాలి దుర్గ ప్రసాద్, నంగి చంద్రం, సూర సంపత్, అందే బాబు, ఒగ్గు తిరుపతి, ముద్దల్ల యాదయ్య, ముద్దల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ సేవా భవనం నందు లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మఖ్తల్ బీమా ఆధ్వర్యంలో లయన్ డీవీ చారి అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 50మంది వరకు కంటి చికిత్స కోసం హాజరు కాగా, పరీక్షించి కంటి శస్త్రచికిత్స అవసరం ఉన్న 30 మందిని ఆపరేషన్ కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని, మఖ్తల్ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతోపాటు మాజీ మంత్రి, మాజీ లయన్స్ చార్టర్ ప్రెసిడెంట్ స్వర్గీయ ఎల్లారెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నేడు మహాత్మా గాంధీజీ జయంతి పురస్కరించుకుని వాసవీ ఆలయం వద్ద గాంధీ విగ్రహానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తామని తెలిపారు దీంతోపాటు



అమావాస్య సందర్భంగా అనుగొండ శ్రీనివాసులు సహకారంతో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఉంటుందని, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్,కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, మామిళ్ల పృథ్వీరాజ్,కంటి వైద్య నిపుణులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 01:**

అలంపూర్ ఉండవెల్లి మండల పరిధిలోని బొంకూర్ గ్రామంలో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బంతిపూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మద్దిలేటి, రమణమ్మ,సాయిబాబు,జయశిల,పుష్పావతి, పెద్దయ్య, రమ్య,శ్రీనివాసులు, సురేష్,వెంకటేష్,రోహిత్,తదితరులు పాల్గొన్నారు.

# 500 సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 01:**

అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలో 500 సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు వారు మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు ఉన్న మహిళకు ప్రతి గ్యాస్ సిలిండర్ పై 500 సబ్సిడీ రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఏదైతే ప్రభుత్వం హామీ ఇచ్చిందో పనిలో ఉన్నదని కొంత లేట్ అయినా కూడా కచ్చితంగా నెరవేరుస్తుందని మాట్లాడడం జరిగింది.ఇట్టి పథకంలో మున్సిపాలిటీ నందు 19వ వార్డు 11వ వార్డు నందు గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి.ఐజ పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ మధు కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న ఐజ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఉప్పరి బసవరాజు. ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి. బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి



మధు.మైనార్టీ సెల్ అధ్యక్షుడు శాలి ఫైల్ మాన్.తెలుగు బీసన్న. భీమన్న.తెలుగు రాముడు.చిన్న కృష్ణ.భీమయ్య చారి. తాయప్ప. మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు అర్హులైన ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

## -జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి: డి.సరోజ

**గద్వాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గద్వాల జిల్లా యందు 2024-25 విద్యా సంవత్సరం గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు అర్హులైన ఎస్సీ విద్యార్థిని/విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డి.సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనాలకు ఆదాయ పరిమితి రూ.2,00,000నుండి రూ.2,50,000 పెంచినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా నూతన విధివిధానాలను "ఈ-పాస్" వెబ్సైట్ నందు మార్పు చేసినట్లు తెలిపారు. మొదటగా విద్యార్థి ఇంటర్నెట్ నందు ఎస్ఎస్సి,ఆధార్ కార్డు వివరాలతో తాత్కాలిక ఈ-పాస్ ఐడి 12 అంకెలతో ఇవ్వబడుతుందని,ఎస్ ఎస్ సి మెమొలో ఉన్న వివరాలు ఆధార్ వివరాలకు సరిగ్గా లేని పిదప దగ్గరలో ఉన్న మీ సేవ కేంద్రాల్లో ఆధార్ వివరాలు సరి చేసుకోవాలని అన్నారు. తదుపరి ఈ -పాస్ ఐడి నెంబర్ తో దగ్గరలోని మీసేవ కేంద్రం వద్ద బయోమెట్రిక్ వేయవలసి ఉంటుందని, బయోమెట్రిక్ అనంతరం విద్యార్థి ఇంటర్నెట్ సెంటర్ ను సంప్రదించి పూర్తిస్థాయిలో నమోదు పూర్తి చేసి తర్వాత సంబంధిత కళాశాలలో సమర్పించాలని,ఈ విషయాన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపల్ మరియు యాజమాన్య ప్రతినిధులు తమ విద్యార్థులకు నమోదు ప్రక్రియ పైన అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

# ముఖ్యమంత్రిని కలిసిన చైర్మన్ రాములు నాయక్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 1( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నగరంలోని సీఎం రేవంత్ రెడ్డి స్వగృహంలో సోమవారం రాత్రి మర్యాదపూర్వగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో పాటు నాతో చర్చించడం జరిగిందని మద్దిమడుగు ఆలయ చైర్మన్ దేశవత్ రాములు నాయక్ పేర్కొన్నారు. నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ పబ్బతి మద్దిమడుగు ఆలయ చైర్మన్ నియామకం తర్వాత మొదటిసారిగా మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డికి కలవడం జరిగిందని అదే క్రమంలో ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరడం తో ఆలయ అభివృద్ధి కొరకు అన్ని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారని దేశవత్ రాములు నాయక్ ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఆలయ చైర్మన్ రాములు నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి చైర్మన్ బాధ్యతలు అప్పజెప్పిన పదవికి వన్నె తెచ్చే విధంగా ఆలయ కమిటీ సభ్యులతో చర్చించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆలయానికి



వచ్చే భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించే విధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్



**(ప్రజాజ్యోతి)వంగూర్ అక్టోబరు 1**

ఈరోజు రంగాపూర్ గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా సుభాష్ చంద్రబోస్ యువజన సంఘం ఏర్పాటు చేసిన రంగాపూర్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ క్రికెట్ ప్రారంభించడమైనది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వంగూరు ఎస్సై మహేందర్ కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ మంద రాజేందర్ ఇట్టి క్రికెట్ లీగ్ మ్యాచ్లో 8 టీంలురావడం జరిగిందిఅందులోఆజాద్ వసేనరుద్రఫైటర్ శ్రీవారి నారాయణ సేన ఎస్ బి ఎం ఆరెంజ్ ఆర్మీ మల్లికార్జున రోహన్ రైడర్స్ అంజనీపుత్ర ఇట్టి కార్యక్రమంలో రంగాపూర్ యువజన సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రూ.16 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో రూ. 16 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలవకుండా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, బి.వెంకటేష్ గౌడ్, పోశెట్టిగౌడ్, కుమారచారి, రఘు, కె.వెంకటేశ్వర్లు, మస్తాన్ వాలి, సంతోష్ బిరాదర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు





**గద్వాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల గద్వాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి విచ్చేయగా, వారిని పాఠశాల ఎన్ సి సి విద్యార్థుల కవాతు మధ్యన వేదిక మీదకు ఆహ్వానించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. వెంకట్ నర్సయ్య పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రకృతిలో దొరికే సహజ పుష్పాలతో తయారుచేసిన బతుకమ్మ రూపంలో ఉన్న గౌరమ్మను కవితా దేవి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని సరైన ప్రణాళికతో ముందుకు సాగి,విజయం సాధించాలని, ఆ విజయాన్ని మీ తల్లిదండ్రులు చూసినప్పుడు వారి ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుందని, అదే అసలు సిసలైన పండగని విద్యార్థులకు దిశా,నిర్దేశం చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా విద్యార్థులతో, ఉపాధ్యాయులతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కవితా దేవి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు బి విష్ణు,యువతి,హైమావతి, సునీతభాయి,సౌమ్యదేవి,కవిత,శివప్రియ,రాధిక,కృష్ణ,సవరన్న,నాగరాజు, మహేందర్, రహమత్,రాజు,జానకి రాముడు, ఎన్ సి సి ఉపాధ్యాయుడు రాముడు, రాధాకృష్ణారెడ్డి,ప్రశాంత్,కేశవ్ ,దౌలత్ మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం









**గద్వాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దేవాలయ పరిసరాలలో ప్లాస్టిక్ చెత్తచెదారం తొలగించి,వాటి వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు దాదాపు 5 కిలోల ప్లాస్టిక్కు సేకరించి పారిశుద్ధ కార్మికులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రిన్సిపాల్ జి కృష్ణ, అధ్యాపక బృందం కూడా అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులు గౌడ్, నరసింహులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వలన అనేక దుష్ఫలితాలు ఏర్పడతాయని ఇది కొన్ని సంవత్సరాల పాటు భూమిలో కరగకుండా అలాగే ఉండి పోతుందని దీనివలన శ్వాసకోస వ్యాధులు మరియు కాలుష్యం ఏర్పడుతుందని తెలియజేస్తూ కావున వీలైనంత వరకు ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సాధారణ కాగితాన్ని వాడాలని సూచించారు. అదేవిధంగా చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో కాలువలలో ప్లాస్టిక్ ను వేయరాదని, ప్రజానీకం అధికంగా ఉండే ప్రాంతాలలో పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్ర పరుచుకోవాలని లేకపోతే వ్యాధులు అనేకంగా ప్రబలుతాయని సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,దేవాలయం పరిసర ప్రాంతాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేస్తున్న సేవలను అక్కడ ఉన్న ప్రజానీకం అభినందించడం జరిగింది.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

## జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు

గద్వాల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):



మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల,పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు.షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబరు మాసంలో 93 హాట్స్పాట్స్ ను సందర్శించడం జరిగిందనీ,పిర్యాదులు 02 రాగా 2 ఎఫ్ ఐ ఆర్ లు,10 రెడ్ హ్యాండెడ్ కేసులు,10 పెట్టి కేసు లు,12 కౌన్సిలింగ్ లు చేసి 05 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు షి టీం 8712670312 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో కళా బృందాల ద్వారా కూడా షి టీం అవగాహన సదస్సులు గ్రామాలలో నిర్వహించి చైతన్యం చెయ్యడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం రవాణా టెండర్లు

-ఉమ్మడి జిల్లాలో ఒకరూలు...వనపర్తికి మరో రూలు

-కొరవడిన కలెక్టర్ పర్యవేక్షణ

-పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం

-బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):



వనపర్తి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం రవాణా టెండర్లు కేటాయిస్తున్నారని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం రవాణా కొరకు టెండర్లు ఆహ్వానించిందని,అయితే కొన్ని కారణాల వల్ల జిల్లాలోని కొత్తకోట, పెబ్బేరు సెక్టారుకు సంబంధించిన టెండర్లు రద్దు చేసి మళ్లీ రీ టెండర్లకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు.దీనికి సంబంధించి కొత్తకోట సెక్టారుకు 2, పెబ్బేరు సెక్టారుకు 3 దాఖలు కాగా మంగళవారం వాటిని ఓపెన్ చేశారన్నారు.నిబంధనల ప్రకారం దాఖలు చేసిన వాహనాలకు సంబంధించిన పత్రాలను అడిషనల్ కలెక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు సమక్షంలో రోడ్డు రవాణా అధికారి పరిశీలించాలన్నారు.కానీ ఫారం 24 కు సంబంధించిన కొన్ని పత్రాలు నాగర్ కర్నూలు జిల్లా ఆర్టీవో ముద్ర వేసి ఇచ్చారని, కానీ సంతకం లేదన్న కారణంతో వనపర్తి ఆర్టీవో అభిప్రాయం తీసుకోకుండానే జిల్లా మేనేజర్ ఇర్ఫాన్ గారు పెబ్బేరు ,కొత్తకోట సెక్టార్లకు సంబంధించిన ఒక్కో టెండర్ ఫారం రద్దు చేశారని మండిపడ్డారు.నాగర్ కర్నూలు,కల్వకుర్తి, అచ్చంపేట తదితర ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన పత్రాలు సమర్పిస్తే అక్కడ ఆమోదించారని, వనపర్తి జిల్లాలో మాత్రం ఎందుకు రద్దుచేశారో చెప్పాలన్నారు.కీలకమైన శాఖలపై కలెక్టర్ గారి పర్యవేక్షణ కొరవడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైనా కొన్ని శాఖల అధికారులు మాత్రం బిఆర్ఎస్ నాయకుల ఒత్తిడికి తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు.పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఇర్ఫాన్ గారి అవినీతి అక్రమాలపై సాక్ష్యాధారాలతో సహా రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్,మహిందర్ నాయుడు, శివ గౌడ్, మ్యాదరి రాజు, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్లవెల్లి భరత్, గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్,తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భవాని నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత స్వాగత కార్యక్రమం

ఘట్కేసర్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి) :



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురుకుల్ కళాశాలలో నిర్వహించే శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం దుర్గామాతా స్వాగత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చూడటానికి రెండు కన్నులు చాలవు అన్నట్టుగా అమ్మవారికి స్వాగతం పలికారు నిర్వాహకులు. అఖండ జన సమూహం మధ్యలో భక్తి పాటలతో, మహారాష్ట్ర దౌలక్ నృత్య ప్రదర్శనతో అంగ రంగవైభవంగా వేడుకని శ్రీ భవాని నవరాత్రి ఉత్సవ సమితి నిర్వహించింది.

## ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు హాజరుకావాలని బండి రమేష్ కు ఆహ్వాన పత్రిక

-అందించిన కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు...



బాలానగర్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడ లోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గా ఉత్సవ కమిటీ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డిని, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషెర్మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, జనరల్ సెక్రటరీ హేమంత్, ఎడ్ల మనోజ్, టెక్కల కృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండగకు ఊరెళ్తున్నారా జరభద్రం

-ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి

-ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

-జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి , అక్టోబర్ 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



దసరా పండుగ పురస్కరించుకొని స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు తమ సొంత గ్రామాలకు కాని, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ సూచించారు. దసరా పండుగ వేళ దొంగతనాల నియంత్రణకు జిల్లా ప్రజలకు ఎస్పీ పలు సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. ఊళ్ళకు వెళ్లే వారు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేసి మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది.ఇండ్లలో నుండి బయటకు వచ్చే ముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం, షార్ట్ సర్కుట్ కాకుండా జాగ్రతలు పాటించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి.అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.ప్రయాణాలలో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకొని, సంతోషకర వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని జిల్లా ఎస్పి సూచించారు.

## పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**చేవెళ్ల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):**

తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా చేవెళ్ల పట్టణ కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థినులు బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ పాఠశాల, శ్రీ సాయి చైతన్య హై స్కూల్, సిల్వర్ డెల్ స్కూల్, జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకొన్నారు. ఆయా పాఠశాలలో విద్యార్థినిలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పూజ లు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. ఆడపడుచులు అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. చిన్నారులు సైతం బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు. అనంతరం సమీపంలోని పుష్కరిణిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. పూలనే దేవతగా కొలిచే అపురూపమైన పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను బతుకమ్మ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుంట్లూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 01(ప్రజా జ్యోతి)**

అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుంట్లూరు జిల్లా పరిషత్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తవిటి రాజేశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేసి బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు రంగురంగుల పువ్వులతో అందంగా అలంకరించి బతుకమ్మలను పేర్చి నూతన వస్త్రాలు ధరించి సాంప్రదాయ బద్ధంగా అడుగులు వేస్తూ బతుకమ్మ పాటలతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పూజించారు. ఈ సందర్భంగా చైర్మన్ తవిటి రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు, మహిళా సిబ్బంది కలసి విద్యార్థినీలతో కలసి బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరీ మాతగా భావించి పూజించడం ప్రపంచం మొత్తంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కనిపిస్తుందన్నారు. విద్యార్థులందరూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ఆచరిస్తూ తెలంగాణ పేరు ప్రఖ్యాతులను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగల్లో బతుకమ్మ పండుగ ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, భాగ్యమ్మ, సతీష్, శ్రీనివాస్ గౌడ్, రామ్మోహన్ రెడ్డి, మురళీకృష్ణ, శిరీష, అటెండర్ అన్వర్, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలతో పూర్తి అయిన పోషక పునరావాస కేంద్రం






**-జిల్లాలోని స్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు సద్వినియోగం చేసుకోవాలి**

**-అత్యాధునిక పరికరాలతో ఆధునిక శస్త్ర చికిత్స గదిని ఏర్పాటు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):**

నర్సింగాయ పల్లి వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు, వైద్య సిబ్బందితో పోషక పునరావాస కేంద్రం (%చీ=జ%) ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో ఎత్తుకు తగ్గ బరువు, వయసుకి తగ్గ ఎదుగుదల లేని పిల్లలకు ఉచిత వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. 5 పడకల వసతితో అన్ని మౌలిక వసతులతో ఏర్పాటుచేసిన ఎన్.ఆర్.సి కేంద్రంలో చిన్న పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం, రక్త హీనత వంటి రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలను ఎన్.ఆర్.సి సెంటరులో చేర్చి పిల్లలకు ఉచితంగా పౌష్టికాహారం, నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు పొందాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రితో పాటు నర్సింగాయ పల్లి వద్ద గల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ముందుగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలో అవుట్ పేషంట్ విభాగం, లేబర్ వార్డు, పురుషుల వైద్య వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్యుల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు.అన్ని వసతులతో శస్త్ర చికిత్స ఆపరేషన్ థియేటర్ ను సిద్ధం చేయాలని అత్యవసర సేవల కొరకు ఆసుపత్రికి వచ్చే రోగులకు శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు వైద్య కళాశాల విద్యార్థుల శిక్షణకు ఉపయోగపడే విధంగా రూపొందించాలని సూచించారు.అదేవిధంగా ట్రామా కేర్ యూనిట్ సైతం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతు, మార్పు చేర్పులు పనులు త్వరగా పూర్తి చేయాలని టి.ఎస్.యం. ఐ.డి సి. సహాయ ఇంజనీరు శివ ను ఆదేశించారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, చిన్న పిల్లల వైద్యులు డా. చంద్రమోహన్, ఎ. ఈ. శివ, వైద్య సిబ్బంది తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు





**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 1:**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఇందుకోసం ప్రతిని అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక అర్బన్ ఒక రూరల్ ప్రాంతాన్ని ఎంచుకొని పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి పారదర్శకంగా కుటుంబ డీజిల్ కార్డు జారీ ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారితో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డులు,ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ,డబుల్ ల్ బెడ్ రూమ్, ధాన్యం తదితరా అంశాలపై జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టే కుటుంభ డిజిటల్ కార్డుల గుర్తింపు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నియోజకవర్గానికి ప్రత్యేక అధికారి పర్యవేక్షణ ఉంటుందని క్షేత్రస్థాయిలో అధికారులు ఇంటింటికి వెళ్లి కుటుంబ సమగ్ర వివారాలను సేకరించి నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో నాన్ లే అవుట్ భూముల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న లేఔట్ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను గడువు లోగా సజావుగా పూర్తయ్యలా అన్ని చర్యలు తీసుకోవాలని,జిల్లా మండల,మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించుకొని దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి సర్వే నెంబర్లు ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య రోడ్డు విస్తీర్ణం ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందు అవి ప్రైవేటు స్థలమా లేక ప్రభుత్వ స్థలము అనేది నిర్ధారించుకొని త్వరత గతిన పూర్తి చేయాలని అన్నారు.వీడియోకాన్ ఫ్రెస్ లో డి పి ఓ రామ్మోహన్ రావ్ నాలుగు నియోజకవర్గాల ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ తక్షణ చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్







**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్01:**

నారాయణపేట జిల్లాలో జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు, రెవెన్యూ, ఆర్టీవో, ఆర్ అండ్ బి అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్లో రోడ్డు ప్రమాదాల నివారణ పై రోడ్డు సేఫ్టీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతినెల రోడ్ సేఫ్టీ సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని, గత నెల నిర్వహించిన సమావేశంలో నోట్ చేసిన రోడ్ సేఫ్టీ పనులు ఏమి చేశారో చెప్పాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. రోడ్ సేఫ్టీ సమావేశానికి కమిటీకి సంబంధించిన జిల్లాస్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని, వారి స్థానాల్లో వేరే అధికారులను పంపిస్తే గత సమావేశంలో చర్చించిన అంశాలపై వారికి సరైన అవగాహన ఉండదని ఆమె తెలిపారు.నారాయణ పేట నుంచి మక్తల్ వెళ్లే రోడ్డు అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అత్యంత దయనీయమైన రోడ్డు మరెక్కడా ఉండదేమో అని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఆ రోడ్డు గుండా అంబులెన్స్ వాహనాలను తీసుకురావద్దని, ప్రత్యామ్నాయ రోడ్డు ను ఎంపిక చేసి నివేదిక ఇవ్వాలని ఆమె డిఎస్పి నల్లపు లింగయ్య కు సూచించారు.ఆ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఈ ఈ దేశ్యా నాయక్ ను ఆదేశించారు. అసలు ఎందుకు ఆ రోడ్డు మరమ్మతు పనులు చేయడం లేదని, ఎందుకు గుంతలు ఏర్పడ్డాయని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.ఆ రోడ్డు మార్గంలో కొన్ని కాలువలు ఉండటంతో వర్షాల వల్ల నీరు పారుతూ గుంతలు ఏర్పడ్డాయని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. ఇటీవలే ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్ కింద రూ.14 కోట్లతో 26 కిలోమీటర్ల మేర మక్తల్ కొత్త రోడ్డుకు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని ఆర్ అండ్ బి ఈ ఈ కలెక్టర్ కు తెలిపారు. కాజ్ వే లు, గ్రామ మార్గాల వద్ద సీసీ రోడ్డు వేస్తూ.. ఒక మీటరు ఎత్తు పెంచి తారు రోడ్డును వేసేలా ఆ ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఎన్ హెచ్ ఏ ఈ ఈ శాలిని మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లాలో గుర్తించిన ప్రమాద మలుపు దారులు,డేంజర్ జోన్ల వద్ద రంబల్ స్ట్రిప్ట్ , సైన్ బోర్డులు, ప్రమాద నివారణకు అవసరమైన వాటిని ఏర్పాటు చేసెందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి తెలుపుతూ జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణ కూడలి వద్ద అతివేగంగా వాహనాలు వెళుతున్నాయని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక జిల్లా కేంద్రంలో చాలా వాహనాలు రాంగ్ రూట్లో వెళ్తున్నాయని, వన్ వే లో వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మరికల్ మక్తల్ కోస్గి పట్టణాలలో వన్ వే రోడ్ల గురించి కమిటీ ఏర్పాటు చేయాలని ఎస్పీ తెలిపారు. ఇలాంటి మీటింగ్ వల్ల అందరూ కలిసి ఒక రోడ్డు ప్రమాదాన్ని ఆపి,ఒక జీవితాన్ని కాపాడిన వాళ్లం అవుతామని ఆయన పేర్కొన్నారు. సిఐలు మాట్లాడుతూ సర్కిళ్ల వారీగా రోడ్డు ప్రమాదాల కేసుల గురించి వివరించారు. గత నెలలో పోలిస్తే ఈ నెల తక్కువ ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు. సమావేశంలో ఆర్డీవో మేఘా గాంధీ, ఆర్ అండ్ బి ఈ ఈ దేశ్యానాయక్, డి ఈ ఈ రాములు, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత, సిఐలు శివశంకర్, చంద్రశేఖర్, కోస్గి ,మక్తల్ మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గోమాత పూజ ఎంతో పవిత్రత



**నందిగామ, అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):**

గోమాతను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ అన్నారు. నందిగామ మండల కేంద్రం మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ ఆవును కొనుగోలు చేసి గంగిరెద్దుల వాళ్లకి ఆవును బహకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జిల్లెల్ల బాల్రెడ్డి చాకలి నరసింహ ఎర్రగారి రమేష్ సప్పిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాలు ఎంతో తోడు పడతాయి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )**

130 సుభాష్ డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీలో జరిగినటువంటి సంక్షేమ సంఘం ఎన్నికలలో, ఎస్.విజయసాగర్ రెడ్డి వరుసగా మూడవసారి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. సంక్షేమ సంఘం వారు శ్రీ సాయిబాబా దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, దేవాలయ కమిటీ అధ్యక్షునిగా బి.యాదగిరి యాదవ్, ప్రధాన కార్యదర్శి గా నందమ్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ గ్రామంలోని, సిపిఆర్ కాలనీలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు,, కె.యం.ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బోకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం వారిని, శ్రీ సాయిబాబా దేవాలయ కమిటీ వారిని అభినందించారు. సంక్షేమ సంఘం వారికి, దేవాలయ కమిటీ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, కార్యవర్గ సభ్యులు వి. హరిబాబు, .జి.ఎస్. రాజు,ఎస్ కే వి. రాజు, సుందరయ్య,శంకర్ చారి, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల జోలికి వస్తే బంగ్లాదేశ్ ప్రధానికి పట్టినగతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుంది

**-హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే సహించేది లేదు....**

**-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో హైడ్రా విషయంలో ప్రజలు తిరగబడితే బంగ్లాదేశ్ ప్రధానికి పట్టిన గతే ప్రభుత్వానికి పడుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ హైడ్రా న్యాయ స్థానాల నిర్ణయాలను, చట్టాలను సైతం గౌరవించని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తూ పేద ప్రజల జోలికి వస్తే సహించేదిలేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని బోయిన్ చెరువును మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరిజన బస్తీకి చెందిన పేద ప్రజలు తమ నివాసాలను కూల్చివేస్తారన్న భయాందోళన వ్యక్తం చేయగా ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని చెరువుల పూర్తి సమగ్ర



సమాచారాన్ని తనకు అధికారులు అందజేయాలని ఆదేశించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే రాజకీయ నాయకుల పై ఘాటైన విమర్శలు చేశారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ భయపడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్, నరేందర్ గౌడ్, ఇర్ఫాన్, మక్కల నర్సింగ్ రా వు, ఇజాజ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరెళ్ళ రోడ్డు మరమ్మత్తులకు మర్పల్లి కృష్ణారెడ్డి సాయం



**చేవెళ్ల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల నుండి ఊరెళ్ళకు వెళ్లే రోడ్డు మార్గంలో మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్తులు యువత అందరు కలిసి రోడ్డు మరమ్మత్తులు జరుగుతున్నాయి. రోడ్డు మరమ్మత్తులో భాగంగా గ్రామ ప్రజలకు అండగా నేను సైతం సహాయ సహకారాలు అందిస్తానని చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి ముందుకొచ్చారు. వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నుంచి ఎర్రవల్లి గేటు వరకు మొరానికి వాహనాలకు అయ్యే మొత్తం ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చాడు. మర్పల్లి కృష్ణారెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఊరెళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ ఎండి జహంగీర్, ఊరెళ్ళ మాజీ ఉప సర్పంచ్ విట్టలయ్య, నాయకులు కరికె శ్రీపాల్, గ్రామ పెద్దలు, యువకులు వినయ్ రెడ్డి, ఉబ్బటి బుచ్చయ్య, బుగ్గయ్య, మోబిన్, మహేందర్, శ్రీను, నర్సిములు, పవన్, జి రాజు, వంశీ, వినయ్, నగేష్, ప్రవీణ్, శ్రవణ్, పొట్ట దయాకర్ ఎండి. అసిఫ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా తీరుతో బాధపడుతున్న తాండ్ర గోపాల్ కుటుంబం

**-తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్**

**ముషీరాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి) :**



హోంగార్డు గోపాల్ మరణించినట్టుగా పలు సోషల్ మీడియా మాధ్యమాలలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచారాల వల్ల ఆ కుటుంబం మరింత బాధ పడుతుందని, వాస్తవాలు తెలుసుకోకుండా అసత్యాలను ప్రచారం చేయకూడదని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ తాండ్ర గోపాల్ గత నెల 26న మల్కాపూర్ చెరువులో అక్రమ భవన నిర్మాణ కూల్చివేత క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు భవనం పేల్చివేయడంతో రాయి వేగంతో గోపాల్ తలకు తాకి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలిలోని ఏఐజి హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. గోపాల్ కుటుంబానికి అండగా ఉండి చికిత్స చేయిస్తున్న సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ కు, ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు కృతజ్ఞతలు తెలిపారు. గోపాల్ పూర్తి స్థాయిలో కోలుకొని మళ్ళీ విధులు నిర్వహించే వరకు ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలబడాలన్నారు. వారికి కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర హోంగార్డుల ఆర్థిక స్థితిగతులను పరిగణలోకి తీసుకొని ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలన్నారు. గత 5 సం.లుగా పెండింగ్ లో ఉన్న యూనిఫామ్ అలావెన్స్ విడుదల చేయాలన్నారు. రాబోయే దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని సకాలంలో వేతనాలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మంత్రి కొండా సురేఖ పై అభ్యంతరకర పోస్టులకు నిరసన

**-కెపిహెచ్బి లో శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మల దగ్ధం...**

**-ఫోటోలపై మహిళలు చెప్పుతో కొడుతూ దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన మహిళా కాంగ్రెస్ నేతలు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి) :**



రాష్ట్ర దేవాదాశాఖ మంత్రి కొండా సురేఖ పై బిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు అక్కడికి చేరుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కేటీఆర్, హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి తో పాటు మహిళా నేతలు మాట్లాడుతూ తెలంగాణ బీసీ ఆడబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కు రఘునందన్ రావు (బీజేపీ ఎంపీ మెదక్ )మెడలో దండ వేశాడని, కళ్యాణ్ లక్ష్మి డబ్బులు ఇచ్చారా అని ఎగతాళి చేసి అవమానించిన కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహన సంస్కారం చేసినట్లు తెలిపారు. అంతేగాక వారికి ప్రజలు రాజకీయ కోరికట్టిన బుద్ధి రాలేదని, అందుకే వారికి రాజకీయ సంతాపం తెలిపినట్లు తెలిపారు. తెలంగాణ బడుగు, బలహీనవర్గాలకు జరిగిన అవమానానికి మహిళలు టిఆర్ఎస్ నేతలను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్, హరీష్ రావు కేటీఆర్ లు బడుగు, బలహీన వర్గాల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు. మహిళల గురించి అసభ్య పదజాలంతో మాటలు మాట్లాడి ఓడిపోయిన మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర, రేష్మ, 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, లక్ష్మీనారాయణ, నల్లికాంత్, రాజ ముదిరాజ్, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, సోను, సతీష్, మహిళా డివిజన్ నాయకురాలు సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, మారుతి, యమునా, సుందరి, విజయలక్ష్మి, మమత, రమ్య, మరి మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# వృద్ధాప్యం శరీరానికి కానీ మనసు కాదు









**-వయోవృద్ధులు ఎంతో అనుభవంతో ఉండి యువతకు మార్గదర్శకంగా నిలుస్తారు**

**-ఆనందంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**-జిల్లా ధర్మ కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**సంగారెడ్డి, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

వృద్ధాప్యం శరీరానికి కానీ మనసు కాదని, వయోవృద్ధులు ఎంతో అనుభవంతో ఉండి యువతకు మార్గదర్శకంగా నిలుస్తారని, వారు ఆనందంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా ధర్మ కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దినోత్సవం వేడుకలను మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి బి రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 కల్పిస్తున్న రక్షణ మరియు హక్కుల పై వయోవృద్ధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూవృద్ధాప్యం శరీరానికి కానీ మనసు కాదని, వయోవృద్ధులు ఎంతో అనుభవంతో ఉండి యువతకు మార్గదర్శకంగా నిలుస్తారని, వారు ఆనందంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగం అంతా కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు. వయోవృద్ధులు ఎవరైనా నిధారణ గురి అయితే రెవెన్యూ డివిజన్ అధికారికి రాతపూర్వకంగా సంప్రదించి తగు న్యాయం పొందవచ్చు నాయన సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి కే లలిత కుమారి మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ది గాయత్రి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవలు అందిస్తున్న 12 మంది వయోవృద్ధులకు వారి సేవలను గుర్తిస్తూ వారికి శాలువలతో మరొక సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మెప్మా అధికారి ఆర్ గీత, అధికారులు వెంకటేశం, నర్సారెడ్డి, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఎకరాల భూమి కావాలని, లేనిపక్షంలో రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ఇంద్రానగర్ కాలనీవాసులు

**-ఇంద్రానగర్ కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోగల ఇంద్రానగర్ బస్తీలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నామని, ఇతరుణంలో రేవంత్ రెడ్డి ఎంపీ అయిన తర్వాత బస్తిలో పర్యటించి ఇందిరానగర్ అభివృద్ధి కోసం రూ. 1కోటి నిధులు కేటాయించారని స్థానిక బస్తీ వాసులు తెలిపారు. ఇంద్రానగర్ బస్తీలో పలు పార్టీలకు చెందిన వారు అయినప్పటికీ పార్టీల కతీతంగా బస్తీని అభివృద్ధి చేసుకోవాలని ముక్తకంఠంతో ముందుకు సాగుతున్నామన్నారు. గతంలో ఈ బస్తీ గుడిసెలలో నివాసం ఉంటూ వర్షాలు వస్తే పందులు కూడా నివాసం ఉండేదని తెలిపారు. ఈ బస్తి అభివృద్ధి విషయంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో బస్తీని మరింత అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఈ బస్తిని పర్యటించి తమ వంతు సహాయ సహకారం కూడా అందిస్తామని తెలిపారని అన్నారు. ఈ తరుణంలో స్థానిక బస్తీ వాసులు కొందరు వ్యక్తులు తమ స్వలాభం కోసం బస్తీలో రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, లేనిపక్షంలో రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి కాలనీ వాసులు ఒప్పుకోకపోవడంతో మంగళవారం తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, దేవని సతీష్ మాదిగ, సంజీవరావు మాదిగ, మోజేష్ మాదిగ లతో కలిసి ఇంద్రానగర్ బస్తీలో తిరుగుతూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టేందుకు సంసిద్ధమయ్యారని తెలిపారు. ఈ క్రమంలో కాలనీవాసులు అందరూ ఏకమై వచ్చిన నాయకులతో పూర్తి వివరాలు వెల్లడించిన వారు వినే పరిస్థితిలో లేరని తెలిపారు. దళితులకు న్యాయం చేస్తానని చెప్పి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కనీస ప్రోటోకాల్ పాటించకుండా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్ కు ఏలాంటి సమాచారం అందించకుండా రావడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగదని అన్నారు. స్థానిక ఎస్సీ సంఘం అధ్యక్షుడితో కూడా ఎలాంటి సమాచారం అందించకుండా కొందరు వ్యక్తులు తమ స్వలాభం కోసం బస్తీలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇంద్రా నగర్ కాలనీ వాసులకు వెయ్యి గజాల స్మశాన వాటిక కోసం ఇచ్చారని, కొందరికి ఇండ్లు లేని వారికి ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవడం జరిగిందన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్మశాన వాటికను అభివృద్ధి కోసం కోసం నిధులు కేటాయిస్తామన్నారని తెలిపారు. ఇంద్రానగర్ కాలనీలో లేని పోని అబండాలు మోపి స్థానిక ప్రజలలో ప్రకంపనాలు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు. కాలనీకి సంబంధించిన ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ, స్థానికంగా ఉన్న ఎస్సీ సంఘం అధ్యక్షుడితో కూడా ఏలాంటి చర్చ జరపకుండా నాయకులను వెంటేసుకుని రావడం ఏమిటని ప్రశ్నించారు.

## ఘనంగా శ్రీ వైష్ణవి పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే సంబరాలు

**-ముందస్తుగా దసరా బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్న వైనం**

**-శ్రీ వైష్ణవి దినేదినాభివృద్ధి చెందుతూ నేడు జాతీయస్థాయిలో**




**సంగారెడ్డి, అక్టోబర్ 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైష్ణవి పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఆటపాటలతో సూపర్ లో నాకట్టుకున్నారు. ముఖ్యంగా నర్సరీ క్లాస్ చెందిన విద్యార్థులు చేసిన నృత్యం పై సభాస్థలి లో ఉన్నటువంటి వారి కరతాల జనులతో సమస్యలు మార్మోగిపోయింది. అనంతరం పాఠశాలలోని ప్రతీక క్లాస్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు వారి నృత్యాలతో చూపరుల నాకట్టుకున్నారు . ఈ సందర్భంగా పాఠశాలల గ్రూప్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సంగారెడ్డి శాఖ పాఠశాల 2016లో ప్రారంభమైందని , అప్పటినుండి ఇప్పటివరకు వెను తిరిగి చూడకుండా దినదినాభివృద్ధి చెందుతుందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు . తమ స్కూల్లో మొదటి బ్యాచ్ లో ఉన్న నేడు మెడిసిన్ ర్యాంకుల్లో, ఇంజనీర్ ర్యాంకులు ఉండడమే కాకుండా ఐఐటీలలో కూడా తమ విద్యార్థులు పోటీ పడుతున్నారని అని తెలియజేశారు . ఎందుకు విద్యార్థిని తల్లిదండ్రులు మాకు ఎంతో సహకరిస్తున్నారన్నారు. శ్రీ వైష్ణవి పాఠశాల సేవా దృక్పథంతో నడిపిస్తున్నామని, మునుముందు కూడా విద్యార్థుల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతోపాటు వినయం కూడా నేర్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నిరంతరం విద్యతోపాటు ఆటపాటల్లో కూడా నైపుణ్యాన్ని నేర్పిస్తున్నామన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ విశాల దేవి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయిలో ఉండడం తమకెంతో గర్వకారణం అన్నారు . తమకు మెరుగైన ఉపాధ్యాయ బృందం ఉండడంతో వారందరి సహకారంతో పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలియజేశారు . తాము చేపట్టిన ప్రతి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ చాలా సహకరిస్తున్నారు అన్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించడంతోపాటు తల్లిదండ్రుల పట్ల గౌరవం, గ్రాండ్ పేరెంట్స్ పైన గౌరవం పెంచడంపై విద్యార్థులకు పాఠశాలలో తగిన సూచనలు సలహాలు ఇవ్వడమే కాకుండా వారిని ఒక మంచి మార్గంలో తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు ఎం నాగమణి, ఉమా, జ్యోతి, శ్రావణి, మౌనిక, నవిత అపర్ణ, త్రివేణి , రేఖ, అశ్విని, లతా, శ్యామల, బాలమణి , స్పందన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ బతుకమ్మ సంబరాలు






**చేవెళ్ల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్ పార్టీ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రథమ సంవత్సరం కాలేజీలో జాయిన్ అయిన విద్యార్థులకు సీనియర్లు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచన లత మాట్లాడుతూ... ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు చదవాలన్నారు. చదువు ద్వారానే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థినులు బతుకమ్మలను ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలకు నృత్యం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు విద్యార్థినిలకు కళాశాలలో బతుకమ్మ సంబరాల విశిష్టతను తెలిపారు. పకృతిలో పుట్టిన బతుకమ్మ పండుగతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి భాగస్వాములు కావాలన్నారు. ఆత్మీయతతో అన్ని వర్గాల ప్రజలు జరుపుకునే బతుకమ్మ సాంస్కృతి సంప్రదాయంతో పాటు సమాజ అభివృద్ధిలో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్ సూర్యనారాయణ డాక్టర్ మాలిక్ డాక్టర్ రమేష్ బాబు డాక్టర్ సంధ్య జ్యోత్స్న కవిత ప్రణీత విజయలక్ష్మి విష్ణు ప్రియ తులసి షాజహాన్ తదితరులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

**-సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదగోని చక్రధర్ గౌడ్**

**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి:**

సిద్దిపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి సిద్దిపేట జిల్లా కేంద్రం నుండి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం సిద్దిపేట కలెక్టర్ కు వినతి అందజేశారు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదగోని చక్రధర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రం నుండి కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మానవ కోణంలో ఆలోచించి సామాన్య ప్రజలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు

## బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



హుస్నాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో అక్టోబర్ 7వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టనున్న బహుజన బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా అరుణోదయ విమలక్క, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొనినట్లు నిర్వహణ కమిటీ కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ మండలం లోని పందిల్ల గ్రామంలో కార్యక్రమ వాల్ పోస్టర్స్, కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్త్రీలపై జరుగుతున్న దాడులకు అఘాయిత్యాలకు నిరసనగా స్త్రీల ఆత్మగౌరవానికి రక్షణగా బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విమలక్క నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో స్త్రీలకు మద్దతుగా ప్రకృతి విధ్వంశాన్ని ఆపేలా మహిళల్లో చైతన్యం నింపి పోరాట ధైర్యాన్ని కల్పించడం తోపాటు సమాజంలో యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా కార్యక్రమ నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు మార్క అనిల్ గౌడ్, దండి లక్ష్మి, శ్రీదేవి కోడూరి, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య, మెతుకు కొమురయ్య, బత్తుల రవి, అనగోని రమేష్, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, వెంకటరెడ్డి, బొమ్మగాని అంజన్న, కుమారస్వామి, రాజు, అర్చన, బుర్ర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన జరిపిన తర్వాతనే స్థానిక ఎన్నికలు జరుపాలి

-ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి

తొగుట అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి ):
రాష్ట్ర వ్యాప్తంగా అధిక జనాభా కలిగిన బీసీలు కులాల వారీగా జనాభా లెక్కలు లేకపోవడం బాధాకరం గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన బీసీ జనాభా లెక్కలపై దృష్టి పెట్టలేదు నేటి కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లొ చెప్పిన విధంగా బీసీ లకు రాజకీయం ప్రతినిధి పెంచుతామనిచెప్పిన విధంగా బీసీ కులగనన చేపట్టిన తర్వాతనే ఎన్నికలకు పోవాలని లేని పక్షంలో రాష్ట్రంలో బీసీ కులాలని ఐక్యం చేసి పెద్దఎత్తున ఉద్యమం నిర్మించి అసెంబ్లీని ముట్టడిస్తామని రాష్ట్రంలో రాజకీయంగా ఏ పార్టీ అధికారంలో ఉన్న కొన్ని సామజిక వర్గాల చేతిలోనే ఉంది ఇదివరకు ఉన్న అన్ని ప్రభుత్వాలు బీసీ, ఎస్సి, ఎస్ టి ప్రజలను వాడుకొని మోసం చేశాయని కానీ నేడు బహుజన కులాలు వారి వాటా కోసం గొంతెత్తి డిమాండ్ చేసే పరిస్థితి రాష్ట్రంలో ధర్మ సమాజ్ పార్టీ అధినేత డా.విశారదన్ మహారాజ్ స్వరాజ్య పాదయాత్ర ఎంతగానో తోడ్పాడిందని అదే విధంగా రాష్టంలో అన్ని కులాలని కలుపుకొని పెద్ద ఎత్తున రాజకీయం పదవుల వాటకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుతం కులగనన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ధమాషాగా రిజర్వేషన్లు బీసీ లకు కల్పించాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టగతులు లేకుండా పోతుందని అలాగే జిల్లాలో ప్రభుత్వ వైద్యం అరకొర స్థితిలో ఉందని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లాలో సరిపడా మందులు ఉండేవిధంగా చూడాలని జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక ఎంతో మంది యువత చెడు వ్యాసనాల అలవాటు పడుతున్నారని జిల్లాలో లొ పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలొ మండల అధ్యక్షులు యాసరిని ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి లింగం, కార్యదర్శి సాగర్, రాజకుమార్, కర్ణాకర్, రాజు రాజు తదితరులు పాల్గొన్నారు

# ఇది గడీల ప్రభుత్వం కాదు ప్రజల ప్రభుత్వం

-షాద్నగర్ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)
కేశంపేట మండల పరిధిలోని లింగం ధన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శంకర్ తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం కింద ఉచితంగా కరెంటు మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించింది మహిళలకు మరియు 500 కే వంటగ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు అలాగే రైతులకు రుణమాఫీ చేసింది కానీ ఇంకా కొంతమందికి రైతు రుణమాఫీ రాలేదు కాబట్టి రాని వారికి దసరా లోపు వారికి కూడా ప్రభుత్వం రుణమాఫీ ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లుతప్ప టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాల చేసి ఒక గ్యాస్ సిలిండర్ 11 నుంచి 1200 కు ఇచ్చిందని ఆయన విమర్శించారు అర్హులైన పేద కుటుంబాలకు ఇచ్చింది ఏమి లేదన్నారు ఇప్పుడు ఈ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తప్పకుండా ఇండ్లు ఇస్తుందని ఆయన అన్నారు గత ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలన చేసి ఏవేవో ఆశలు చెప్పి ప్రజలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలం కాకముందే ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు గత ప్రభుత్వం హామీలు తప్ప ఏమి అమలు చేసిన పాపాన పోలేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వరప్ప మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి కొండారెడ్డిపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె బాలీశ్వర్ కొండారెడ్డిపల్లి మాజీ డిప్యూటీ సర్పంచ్ సూరం శ్రీనివాసులు కొండారెడ్డిపల్లి సీనియర్ నాయకులు కే సత్యనారాయణ 9 రేకుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి లాలమోని చంద్రయ్య పోమల్లపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్ మాజీ డిప్యూటీ సర్పంచ్ హనుమగాల రమేష్ కొండారెడ్డిపల్లి సీనియర్ నాయకులు తిరిపిశెట్టి దర్శన్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## కుత్బుల్లాపూర్ కు మెట్రో సేవలను విస్తరించాలని మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరానికి మణిహారంగా మహానగర ప్రజలకు తన సేవలను అందిస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) ఫేజ్ -2 లో కుత్బుల్లాపూర్ కు మెట్రో సేవలను విస్తరించాలని కోరుతూ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బేగంపేట్ లోని హైదరాబాద్ మెట్రో రైల్ భవన్ లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ఎంతోమంది ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చుతూ దేశంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైల్ సంస్థగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైల్ ను విస్తరించాలని భావిస్తున్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మెట్రో రైల్ ఫేజ్ -2 విస్తరణలో కుత్బుల్లాపూర్ ప్రాంతాన్ని ప్రాధాన్యతను ఇవ్వాలని..భాగ్యనగరానికి ఉత్తర దిక్కున అతివేగంగా అభివృద్ధి చెందుతున్న కుత్బుల్లాపూర్ ప్రాంతం నుంచి లక్షలాదిమంది ఉద్యోగులు నగరంలోని వివిధ ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాక కుత్బుల్లాపూర్- సుచిత్ర - కొంపల్లి ప్రాంతాలతో పాటు ఐడీపీఎల్ - చింతల్ - షాపూర్ నగర్ - జీడిమెట్ల - సూరారం - దుండిగల్ ప్రాంతాల నుంచి నిత్యం లక్షలాదిమంది ప్రయాణిస్తుంటారని..హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణలో భాగంగా....రూట్ -1: గండి మైసమ్మ నుంచి సూరారం - జీడిమెట్ల - షాపూర్ నగర్ - చింతల్ - బాలానగర్ చౌరస్తా మీదుగా భరత్ నగర్ మెట్రో స్టేషన్ వరకు అదేవిధంగా రూట్ -2 : మేడ్చల్ నుంచి కొంపల్లి - సుచిత్ర - బోయిన్ పల్లి - మీదుగా సికింద్రాబాద్ కు మెట్రో రైల్ ను ఏర్పాటు చేస్తూ నూతన మెట్రో లైన్ లను ఏర్పాటుచేయాలి. కాబట్టి హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణలో భాగంగా కుత్బుల్లాపూర్ కు మెట్రో రైల్ విస్తరణ ను చేపట్టి ప్రజలు సుదూర ప్రాంతాలకు వేగంగా చేరుకునేలా చూడాలని వినతి పత్రంలో కోరారు. మెట్రో ఎండీ ని కలిసి వారిలో ఎమ్మెల్యే పాటుగా దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

-మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి

నంగునూరు ప్రజాజ్యోతి:
నంగునూరు మండల ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక ఆడబిడ్డలు ఎంతో ఆనందంగా జరుపుకునే వేడుక బతుకమ్మ. నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ పండుగ తొమ్మిది రోజుల పాటు కొనసాగి సద్దుల బతుకమ్మతో ముగియనుంది ప్రకృతిని పూలను పూజించే ఈ ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకునేందుకు మహిళలు సిద్ధమయ్యారు. గునుగు తంగేడు కట్ల తురాయి బంతి మందార తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పూజించనున్నారు కుల మతాలకు అతీతంగా జరుపుకునే ఈ సంప్రదాయ పండగ అందరికీ సంతోషాన్ని కల్గించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు



# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి








-కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి వీ.సీ ద్వారా సమీక్ష

సంగారెడ్డి, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్దిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9 న స్క్రూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/ మునిసిపల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు. సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పైలెట్ సర్వే పూర్తయిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ సర్వే ప్రక్రియను తీరును పరిశీలించేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటిస్తారని అన్నారు. కాగా, భూముల క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటిరెండు రోజుల్లోనే పంపిస్తామని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారుల జాబితాను రూపొందించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ఈ నెల 15 వ తేదీ నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరి ప్రారంభించాలని, ధాన్యం దిగుబడులను అనుసరిస్తూ అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రాష్ట్ర సచివాలయం నుండి వీడియో సమీక్ష లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రం నుండి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డి పి ఓ సాయిబాబా, మునిసిపల్ కమీషనర్లు, ఆర్ డి ఓ లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొదటి బతుకమ్మ సంబరాలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )

బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన పండగ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సతీమణి వడ్డేపల్లి యామిని అన్నారు. మంగళవారం కూకట్ పల్లిలో లో బతుకమ్మ వేడుకలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ పండగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక అన్నారు. బతుకమ్మ అంటే పూల పండుగ అని, కలిపి తెలంగాణలో దశాబ్దాలుగా ఈ పండుగ జరుపుకుంటున్నారన్నారు. బతుకమ్మ సంబరాలు తెలంగాణ పండగల్లో పెద్దపీట వేస్తాయని తెలిపారు.



# అంతకపేటలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు

-పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్



హుస్నాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):

అంతకపేట ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు చేసుకోవడం జరిగిందనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఆట పాటలతో ఆనందంగా గడపగా గుబ్బడి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రోత్సహిస్తూ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును విమర్శించే స్థాయి మైనంపల్లి హనుమంతరావుకు లేదు

- మైనంపల్లి హనుమంతరావు తన తీరును మార్చుకోవాలి
- బిఆర్ఎస్ పార్టీ నాయకులు



సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కుంభాల ఎల్లారెడ్డి, కోల రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణలో బీడు భూములను శశ్యామలం చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు దక్కుతుందన్నారు. గత 10 ఏళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేక, రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి లను ఆకర్షించడానికి కాంగ్రెస్ పార్టీ నేత మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతున్నారని అన్నారు. మల్కాజిగిరిలో ఓడిపోయిన మైనంపల్లి హనుమంతరావు మతిస్థిమితం కోల్పోయి మాజీ మంత్రి హరీష్ రావు పై వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు మైనంపల్లి తన తీరు మార్చుకొని కేసీఆర్ హరీష్ రావులపై ఆరోపణలు చేయడం మానుకోవాలని లేని పక్షంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు..ఈ మీడియా సమావేశంలో పార్టీ నాయకులు పాపయ్య, ఆంజనేయులు, మహేష్, లింగం, రాము, యాదగిరి, ప్రశాంత్, నాగరాజు పలువురు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన



హుస్నాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి): రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు (బుధవారం) హుస్నాబాద్ పట్టణంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా వద్ద జంక్షన్ సుందరీకరణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం పట్టణంలోని స్థానిక ఎల్లమ్మ చెరువు వద్ద మానవ మల వ్యర్థ శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించనున్నారు.

# ఈనెల 6న రెడ్డి ప్రజా ప్రతినిధుల సన్మాన మహోత్సవ సభకు కదలిరావాలి

-జిల్లా అధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి

-రెడ్డి జెఎసి ఆధ్వర్యంలో కట్కూర్ లో విలేకరుల సమావేశం



హుస్నాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి): రాష్ట్ర రెడ్డి జెఏసి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తారీకున జరుగనున్న రెడ్డి ప్రజా ప్రతినిధుల సన్మాన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి రెడ్డి కుల బంధువులు కదిలి వచ్చి సన్మాన మహోత్సవన్ని విజయవ0తం చేయాలని జిల్లా రెడ్డి జెఎసి అధ్యక్షులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి ప్రజా ప్రతినిధులను ఆహ్వాని0చడం జరిగిందన్నారు. రాష్ట్రములోని రెడ్డి నిరుపేదల కోసం 5 వేల కోట్ల రూపాయలతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెడ్డి లను ఆదుకోవాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు ప్రకటించిందని కాని నేటి వరకు రెడ్డి కార్పొరేషన్ కు నిధులు కేటాయించ లేదన్నారు. కనీసం చైర్మన్ ను కూడా నియమించక పోవడం బాదకరం అన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి లలోని నిరుపేదలను గురించి ప్రభుత్వం అలోచించాలని కోరారు. ఈ విలేకరుల మామావేశంలో రెడ్డి జెఎసి జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు కేసిరెడ్డి శశికళ రెడ్డి, గూడ పద్మ, నాయకులు ముకుంద రెడ్డి, దశరతరెడ్డి, శోభ, మంజుల, రాంరెడ్డి, కవ్వ తిరుపతి రెడ్డి తదితరులు పాలుగోన్నారు.

# కేటీఆర్ పై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం

-ఇందిరమ్మ రాజ్యం అంటూనే గూండాగిరిని ప్రోత్సహిస్తున్నరు

-రేవంత్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తుంది

-పేదలకు అన్యాయం చేస్తే ప్రభుత్వం అంతు చూస్తాం

-భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ద్వజం



శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి): భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూసి నిర్వాసితులను కలిసేందుకు వెళ్తున్న కాన్వాయ్ పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటంపై బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తే కాంగ్రెస్ కార్యకర్తలను ఉసి గొల్పుతున్నారన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వం అంతు చూస్తామని హెచ్చరించారు. మూసి నిర్వాసితుల పక్షాన భారాస నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాటాకు చప్పుళ్లకు భారాస భయపడదని అన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు. పేదలకు సాయం చేసేందుకు ప్రభుత్వాలు ఉంటాయని,కానీ రేవంత్ రెడ్డి పేదల పొట్టగొడుతున్నారన్నారు. కూడే కాదు గూడు కూడా లేకుండా చేసే కుట్రలు రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయలను ఢిల్లీకి కప్పం కట్టేందుకు ప్లాన్ చేస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ సొమ్మును ఢిల్లీకి ధారాదత్తం చేసేందుకు పేదలను రోడ్డు పాలు చేసేలా నియంత పోకడను అవలంభిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చే కుట్రలను మానుకోకపోతే అంతు చూస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు ఓటు వేయలేదన్న అక్కసుతో వారిపై బుల్డోజర్లను దించుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్ ప్రజలు అంటే రేవంత్ రెడ్డికి కోపం ఎందుకని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కేటీఆర్ కాన్వాయ్ పై ఉసి గొల్పి దాడులు చేయిస్తున్నారని,అది మంచి పద్ధతి కాదన్నారు. కేటీఆర్ ఎప్పుడూ పేదల పక్షమేనని స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. భారాస పేద ప్రజలకు అండగా నిలుస్తుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు





హుస్నాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో దసరా, బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అందరూ తీరొక్కపూలతో బతుకమ్మను పెర్చుకొని బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. పిల్లలందరూ కోలాటాలు ఆడారు. బతుకమ్మను భక్తిశ్రద్ధలతో తీరొక్కపులతో పేర్చి అందంగా అలంకరించారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ అని, ఈ పండుగను తొమ్మిది రోజులు జరుపుకుంటామని, 9వ రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని పాఠశాల విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను పాఠశాల చైర్మన్ బుర్ర రాజేందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థుని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల అందజేత




చిన్నకోదూర్, అక్టోబర్ 1( ప్రజా జ్యోతి): విద్యార్థులు పాఠశాల స్థాయిలో కష్టపడి చదివితే, భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉంటారని,పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల పాత్ర కీలకమని. మండల విద్యాధికారి సత్తు యాదవరెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాల లో గ్రామ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్మించిన సభా వేదిక ను ప్రారంభించారు. అనంతరం అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీ విజేతలకు నగదు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయురాలు జ్యోతి,విశ్రాంత ఉద్యోగులుధర్మయ్య,కిష్టారెడ్డి,అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రతినిధులు దుర్గయ్య,అశోక్,ఉపాధ్యాయులురామస్వామి,శ్రీదేవి,సమ్మయ్య,కవిత,నరేశ్,దుర్గయ్య,పర్శారాములు,మాధవి,తిరుపతి పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్ భూ నిర్వాసితులను పరామర్శించిన మైనంపల్లి హనుమంతరావు





**-భూ నిర్వాసితులను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది**
**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు**

**సిద్దిపేట(తోగుట)ప్రజాజ్యోతి:**

మల్లన్నసాగర్ భూ నిర్వాసితులను మంగళవారం పరామర్శించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. గ్రామస్తుల సమస్యలు పరిష్కారమే అయ్యేవిధంగా కృషి చేస్తానన్నారు. తుక్కాపూర్ గ్రామానికి వచ్చిన మైనంపల్లి హన్మంతరావు కు గ్రామస్తులు వారి సమస్యలను తెలుపుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమ గ్రామానికి ఎన్నో హామీలు ఇచ్చారని, 250 గజాల స్థలం, డబుల్ బెడ్రూం ఇండ్లు, అర్హతను బట్టి నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని చెప్పి నేటి వరకు నెరవేర్చలేదని, గ్రామాల్లో మల్లన్న సాగర్ కట్టకు సమీపంలో ఇండ్లు ఉన్నందున ఇండ్లలోకి నీరు వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, భూములు కోల్పోయి ఉపాధి లేక కుటుంబ భారమైందన్నారు . అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు భూనిర్వశితులను ఉద్దేశించి మాట్లాడుతూ తుక్కాపూర్ గ్రామస్థుల సమస్యలు తన కళ్ళారా చూశానని, తాను రాజకీయం చేయడానికి గ్రామానికి రాలేదని, నిర్వాసితుల భాధలు తెలుసుకోవడానికే వచ్చానన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూసేకరణ జరిగిన సమయంలో రైతులచే బలవంతంగా సంతకాలు చేయించుకొన్నారని, సంతకాలు చేయని వారిని బెదిరించి మరీ ఒప్పించారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను మోసం చేశారని, భూములిచ్చిన రైతులను ఆదుకోవాలన్న ఆలోచన అప్పటి మంత్రి హరీష్ రావు కు లేదన్నారు. ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించకుండా నిర్వాసితులకు గాలికి వదిలేశారని ఆరోపించారు. భూసేకరణ సమయంలో ఎంతో మంది రైతులు భూములు, ఇండ్లు, గ్రామాన్ని విడిచి వెళ్లాల్సి వస్తుందన్న బెంగతో తీవ్ర మనోవేదనకు గురై మరణించడం అత్యంత భాదాకరమని, చనిపోయిన రైతులకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేసిందని, నిర్వాసితుల పట్ల కర్కశంగా వ్యవహరించిన కేసీఆర్, హరీష్ రావు లకు బాధితులకు న్యాయం చేయాలన్న చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తుక్కాపూర్ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి అవసరమైతే ముఖ్యమంత్రిని తుక్కాపూర్, గ్రామానికి తీసుకొని వచ్చి మీ సమస్యలను స్వయంగా సిఎం కి చూపించి నిర్వాసితులకు మేలు జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇన్చార్జి పూజల హరికృష్ణ, నాయకులు ఎలక్షన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, చెరుకు విజయ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బి.స్వామి, ఉప్పాలయ్య, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మైనంపల్లి మాటలకు ఉసరవెల్లి సిగ్గు పడుతుంది



**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి**

**మర్కూక్ అక్టోబర్ 01(ప్రజాజ్యోతి )**

మైనంపల్లి నియోజకవర్గంలో మీరు చేస్తున్న పరామర్శ యాత్రలు అన్ని రాజకీయ యాత్రలు తప్ప వాటిదో ఒరిగేదేం లేదు మీరు ఎవరి మెప్పు కోసం ఈ యాత్రలు చేస్తున్నారో మా గజ్వేల్ నియజకవర్గ ప్రజలందరికి తెలుసు మీ ఊక దంపుడు ఉపన్యాసలకు ఇక్కడ ఎవ్వరు భయపడరు గుర్తుంచుకోండి. మీ రాజకీయ జీవితం మొత్తం ఏ పార్టీలో ఉంటే వారి మెప్పు కోసం ఏదైనా మాట్లాడుతారు అన్న విషయం ప్రజానీకానికి అందరికి తెలుసు.... ఈ రోజు మీ చేత రెచ్చగొట్టే ప్రసంగాలు చేయించిన నాయకులు అందరు మల్లన్న సాగర్ భూసేకరణ అప్పుడు బిఆర్ఎస్ లో ఉన్నావారే మీ లెక్క కావున ప్రజాలందరికి తెలుసు మీ ఈ యాత్రలు అన్ని రేవంత్ రెడ్డి ప్రసన్నం కోసం అని తెలుసు ఇటువంటి చిల్లర యాత్రలు చేసి మీ స్థాయిని తగ్గించుకోకండి... ఇక్కడ వుంది తెగువగళ్ల కేసీఆర్ అభిమానులు ఎవ్వరు ఉకాదంపుడు ప్రసంగాలకు ఎవ్వరు భయపడరు గుర్తుంచుకోండి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణ యాదవ్, మేకల కనకయ్య, అచ్చం గారి భాస్కర్,యావగారి సంతోష్ రెడ్డి,సంతోష్ యాదవ్,తదితరులున్నారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ బతుకమ్మ ఏర్పాట్లలో గొల్మాల్

**-పట్టణ10వ వార్డ్ కౌన్సిలర్ గోవింద్ రవి**

**హుస్నాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఇష్టం వచ్చినట్లుగా టెండర్లు వేస్తూ కనీసం మున్సిపల్ కౌన్సిలర్ లకు కూడా తెలియకుండా టెండర్లు వేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పట్టణ పదో వార్డు కౌన్సిలర్ గోవిందు రవి ఆరోపించారు. కొందరు కౌన్సిలర్లు, కౌన్సిలర్ ల భర్తలు వారికి సపోర్ట్ గానే పర్సంటేజ్ తీసుకుంటూ టెండర్లకు, బిల్లులకు మున్సిపల్ అధికారులు సపోర్ట్ చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ కౌన్సిలర్ ల తీర్మానం, అంచనా బడ్జెట్ కేటాయింపులు, మున్సిపల్ నోటీసు బోర్డు లో కూడా టెండర్ ప్రక్రియ గడువు తేదీలు వేయకుండా ఎలా ఎవరికి తెలియకుండా టెండర్ వేసి వారికే వచ్చే విధంగా అధికారులను కనుసైగల్లో వుంచుకొని దక్కించుకుంటున్నారని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జరిపిస్తున్న బతుకమ్మ ఏర్పాట్లు ఏ ఇతర కౌన్సిలర్ ల ప్రమేయం లేకుండా కొందరు కౌన్సిలర్ లు, కొందరు కౌన్సిలర్ ల భర్తలు ముఖ్యంగా నడిపిస్తున్న రాద్ధాంతం అన్నారు. కొందరు కౌన్సిలర్ ల వార్డ్ లలో అత్యవసర పనులు చేయవలసి వున్న జనరల్ ఫండ్ లేదు అంటూ బడ్జెట్ లేదు అంటూ మున్సిపల్ కార్మికులకు కూడా సరైన సమయంలో జీతాలు కూడా వేయకుండా బతుకమ్మ ఏర్పాట్లు అనగానే ఇతర కౌన్సిలర్ లకు కూడా తెలియకుండా వేరే కాంట్రాక్టర్ లకు నోటీసు ఇవ్వకుండా రహస్యంగా ఆన్ లైన్ లో టెండర్ వేసి లక్షల్లో దోపిడీ చేస్తున్నారని కొందరు కౌన్సిలర్ లు, కౌన్సిలర్ ల భర్తలు వీరి వెంట వుంటూ మున్సిపల్ విధి విధానాలు కూడా మరిచి మున్సిపల్ అధికారులు బిల్లు



లు పాస్ చేస్తున్నారని విమర్శించారు. బతుకమ్మ ఏర్పాట్ల టెండర్ లో జరుగుతున్న అవినీతిపై తక్షణమే సంబంధిత శాఖ అధికారులచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## పాఠశాలలో.. ముందస్తుగా "బతుకమ్మ" వేడుకలు



**కోహెడ,అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**

మంగళవారం కోహెడ మండల వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోహెడలోని, శ్రీ ఆదర్శ ఇంగ్లీషు మీడియంలో.. కరస్పాండెంట్ అంజయ్య, ప్రిన్సిపాల్ శైలజా ఉపాధ్యాయ బృందం "బతుకమ్మ" కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పూలు తీసుకొచ్చి బతుకమ్మలు ఏర్పాటు చేసి, ఉపాధ్యాయ బృందంతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు బతుకమ్మ ఆటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కోలాటం నృత్యాలు పలువురిని ఆకట్టుకోగా, పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, తల్లిదండ్రులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రమాద బీమా చెక్కులు అందజేత

**–మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**మర్కూక్ అక్టోబర్ 01(ప్రజాజ్యోతి )**



మర్కూక్ మండలం వరదరాజ్ పూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం గొడుగు ఆంజనేయులు, వల్లపు రాజు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు.వీరి ఇరువురికి బిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉన్నందున గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకం వర్తించడంతో మాజీ ఎఫ్ డి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సహకారంతో ఇరువురి బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ తరపున రెండు లక్షలు రూపాయలు చెక్కులను మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. అనంతరం వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు అయ్యాయి అని అన్నారు. ఈ పథకాలలో ఎవరి హస్తం లేకుండా నేరుగా బాధితుల ఖాతాలోకి డబ్బులు జమకూర్చడం సంతోషకరమని అన్నారు. కార్యకర్తల గురించి ఆలోచించే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని,బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ముందు చూపుతూనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మండల నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు,మర్కూక్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్,మాజీ ఎంపిటిసి తుమ్మల లక్ష్మీనర్సమ్మ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్,మాజీ ఎంపిటిసి కృష్ణ యాదవ్,మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్,మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,బిఆర్ ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి,అంతని నర్సింలు,సంతోష్ యాదవ్,మహేష్ నాగేష్,కృష్ణ,రాజు,గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఓపెన్ వర్శిటీలో డిగ్రీ, పీజీ ప్రవేశాలు దరఖాస్తుల గడువు పొడిగింపు

**– రీజినల్ కోఆర్డినేటర్ డా.యం శ్రద్ధానందం**

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీ ఆర్ ఎ ఓయూ) లో వివిధ కోర్సుల్లో ప్రవేశాల గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించినట్లు డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంతీయ అభ్యాసకుల సహాయ కేంద్ర%శీ% రీజినల్ కోఆర్డినేటర్ డా.యం శ్రద్ధానందం మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. వివరాలకు స్థానిక అభ్యాసకుల సహాయ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫోన్ నెంబర్ 7382929615 సంప్రదించాలన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 01:**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పీజీ మరియు డిగ్రీ కళాశాలలో ఉమెన్ డెవలప్ ఎంప ర్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.కళాశాల ఆవరణలో వివిధ రకాల పూలతో కళాశాల విద్యార్థినిలు బతుకమ్మను అందంగా అలంకరించి గౌరమ్మలను తయారు చేసి బతుకమ్మ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పూజలు నిర్వహించారు.బతుకమ్మ పండుగ యొక్క విశిష్టత గురించి అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు.పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొని కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆట పాటలతో బతుకమ్మ సంబరాలను జరిపారు.విద్యార్థుల నృత్యాలతో అలరించి అనంతరం కళాశాల ఆవరణలో గల నీటి కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేసారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వనిత, ఉమాదేవి,శైలజా,ఆశా బేగం తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్ల ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మారుస్తాం





**– వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**–నల్లమల్ల జంగల్ సఫారీ పూనం ప్రారంభోత్సవం**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన ఎన్నో శైవ క్షేత్రాలతో పాటు పర్యాటకులు తిలకించే విధంగా ఎన్నో సుందర ప్రదేశాలు ఉన్న ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్బుగా రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో మారుస్తామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంగళవారం పర్యటనలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో పర్యటనలో భాగంగా పర్యటించిన ఆరోగ్యశాఖ మంత్రి కి మన్ననూర్ ఫారెస్ట్ వనమాలిక కేంద్రం వద్ద స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ బొకే అందిషి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అభయారణ్యం మన్ననూర్ ఫారెస్ట్ వనమాలిక కేంద్రం వద్ద జనరల్ సఫారీ వాహనాలకు మంత్రి పూజలు నిర్వహించే జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లమల్ల లోతట్టు ప్రాంతంలోని అందాలను తిలకించడానికి పర్యాటకులు ఆన్లైన్ సఫారీ టూర్ బుక్ చేసుకున్న వారికి సఫారీ వాహనాల్లో ఫరహాబాద్ వీ పాయింట్ ఇతర అటవీ అందాలను తిలకించే విధంగా సఫారీ టూర్ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

**నేచర్ గైడ్స్ అందుబాటులో సఫారీ టూర్**

సఫారీ టూర్ లో భాగంగా అనుభవజ్ఞులైన నేచర్ గైడ్స్ ఆధ్వర్యంలో పర్యాటకులకు పలు సూచనలు సలహాలు చేస్తూ పర్యటన కొనసాగుతుందని.. అదేవిధంగా పర్యాటకుల కొరకు వనమాలిక ప్రాంగణంలో కాటేజెస్ గదులు అందుబాటులో ఉన్నాయని తద్వారా పర్యాటకులు వీటిని కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. సఫారీ వాహనంలో ఇలాంటి ఇబ్బందులు పర్యాటకులకు కలగకుండా అన్ని సౌకర్యాలతో పర్యటన కొనసాగుతుందని తద్వారా ఈ జంగిల్ సఫారీ యాత్రను పర్యాటకులు వినియోగించుకొని సుందరమైన దృశ్యాలను చూసి తరించే విధంగా అహ్లాదకరమైన వాతావరణంలో ఈ జంగల్ సఫారీ పర్యటన కొనసాగుతుందని ఉన్నత అధికారులు పేర్కొన్నారు. ఈ సఫారీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ రుణమాఫీ అందజేస్తాం

**–జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 1( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

రెండు లక్షల రూపాయలు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని జిల్లా డిసిసిబి సింగల్ విండో చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.. రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు ఉచిత విద్యుత్ సిలిండర్ 500 రూపాయలు అదేవిధంగా దసరా లోపు రేషన్ కార్డు యొక్క ప్రణాళిక ప్రతి ఇంటికి చేరుకొని అధికారులు దరఖాస్తులు తీసుకుంటారని అదేవిధంగా రుణమాఫీ కాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సింగల్ విండో వైస్ చైర్మన్ చిలుక రాందేవ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్,లక్ష్మీనారాయణ,అబ్దుల్ రావుఫ్,దామోదర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,నాగ సాయిలు,సింగల్ విండో కార్యాలయంసిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని సన్మానించిన ఉల్లం గొండ్ల రాజు

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 1( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం లో పర్యటనలో భాగంగా పర్యటించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహను మంగళవారం లింగాల మండల కేంద్రానికి చెందిన నేషనల్ ట్రైబల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లం గొండ్ల రాజు మంత్రికి బొకే అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ కృషితో ఈ నల్ల మల్ల ప్రాంతం పర్యటక హబ్ గా మారడం ఖాయమన్నారు. ఈ ప్రాంతంలో లోతట్టు ప్రాంతంలో జీవిస్తున్న గిరిజనులకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నల్లమల్ల ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన ప్రాంతాలను సందర్శించడానికి వన్యా ప్రాణీలను తిలకించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీ మూడు నెలల విరామం తర్వాత నేడు మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రారంభించడం చేసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో నల్లమల్ల ముద్దుబిడ్డ స్థానిక శాసనసభ్యులు వైద్య వృత్తి నల్లమల్ల ప్రాంతంలో నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తూ



ఆపద్బాంధవుడుగా మారారని ఆయన తెలిపారు. ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు చేపడుతూ ప్రాంతంలోని నల్లమల్ల పేద ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని ఆయన వివరించారు

# కాంట్రాక్టు ఉద్యోగి ఆత్మహత్య

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 1( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

మండల పరిధిలోని మండల కేంద్రం లో తిమ్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆశన్న మంగళవారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల మృతుడి భార్య రాధిక వివరాల మేరకు ఇలా ఉన్నాయి తన భర్తకు కొన్నాళ్లుగా కిడ్నీ సమస్య ఉందని ప్రతిరోజు తన ఆరోగ్యం గురించి మదనపడేవాడని ఇటీవల ఆసుపత్రుల చుట్టూ తిరిగిన నయం కాలేదని అదే మానసిక ఆందోళనతో మంగళవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు తాను చుట్టుపక్కల వారిని పిలిచేసరికి వి గీత జీవిగా పడి ఉన్నాడని వెంటనే జడ్చర్ల ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేస్తామని ఎస్సై నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## ఘనంగా శ్రీ సాయి చైతన్య స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

పెద్ద శంకరంపేట్ పట్టణంలో శ్రీ సాయి చైతన్య స్కూల్లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక గా పాఠశాలలో ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగలను జరుపుకుంటామని బతుకమ్మ పేరు చెప్పగానే తెలంగాణ సంస్కృతి వైభవం గుర్తొస్తుందని సంప్రదాయాలకు ప్రాతినిధ్యనిచ్చే తెలంగాణ రాష్ట్ర ఉత్సవం బతుకమ్మ పండుగ అని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆడపడుచులు గొప్పగా జరుపుకునే పండగలలో బతకమ్మ పండగ ఒకటి అని కరస్పాండెంట్ విగ్రం గంగాధర్ గౌడ్ విగ్రం భువనేశ్వర్ గౌడ్ అన్నారు. ఉపాధ్యాయులు చక్కగా బతుకమ్మను రంగురంగుల పూలతో చక్కగా అలంకరించి గౌరమ్మను పూజించి బతుకమ్మ ఆట పాటలతో సంస్కృతిక నృత్యాల తో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఆటపాటలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పెద్ద శంకరంపేట్ పట్టణం ప్రజలకు పాఠశాల విద్యార్థి విద్యార్థులకు బతకమ్మ పండగ శు











భాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శశి కుమార్, రసజ్ఞ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# ఏజీపీగా బ్రహ్మేశ్వరరావు నియామకం



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 01:**

నాగర్ కర్నూలు జిల్లా ఏజీపీగా అడ్వకేట్ బ్రహ్మేశ్వర రావు నియామకం అయ్యారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డిని బ్రహ్మేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.గౌరవ ప్రదమైన ఏ జీ పీ హోదాలో నిరుపేదల పట్ల సానుకూలతతో ఉంటూ న్యాయ పరమైన అంశాలలో పేదలకు సముచిత న్యాయం చేసేందుకు కృషి చేయాలని %మీాజ% దామోదర్ రెడ్డి కోరారు. అడ్వకేట్ అహ్మద్ అలీ,ఎమ్.డి. అహ్మద్ అలీ,కాంగ్రెస్ నేతలు వెంకటయ్య,హసన్,శ్రీనివాస్ రెడ్డి,సంపత్ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 01:**

అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం జింకలపల్లి గ్రామం పద్మావతి శ్రీనివాస్ రైస్ ఇండస్ట్రీ లో అక్రమంగా108 బ్యాగులు అంటే 50 కింటాలు బియ్యం అక్రమంగా నిల్వ ఉంచడం జరిగింది. 01,10,2024 ఉదయం 7,గంటలకు పూర్తి సమాచారంతో సివిల్ డిపార్ట్మెంట్ తనిఖీ చేసిన అనంతరం బియ్యమును సీజ్ చేయడం జరిగింది.సివిల్ సప్లై ఆఫీసర్ పి, మహారాశి ఫిర్యాదు మేరకు రైస్ మిల్ ఓనర్ చల్లా ప్రకాష్ పై ఇటిక్యాల ఎస్ఐ ఎఫ్ఐఆర్ చేయడం జరిగింది.



# నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన మహిళా అదృశ్యం

**మొయినాబాద్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**

మహిళ కనిపించకుండా పోయిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డి గూడలో జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన బంటు మహేందర్ అతను చెల్లెలు మానస 19 సంవత్సరాలు. ప్రవేట్ ఉద్యోగి. రోజు మాదిరిగా అతని చెల్లెలు మానసని అజిత్ నగర్ బస్ స్టాప్ దగ్గర అతని బైక్ పైన వదిలి వచ్చాడు. ఉద్యోగానికి వెళ్లిన మానస తిరిగి ఇంటికి రాలేదని. తన చెల్లి ఆచూకీ కోసం చుట్టుపక్కల మరియు బంధువుల దగ్గర తెలిసిన వాళ్ళ వద్ద వెతికిన ఆమె ఆచూకీ దొరకలేదు. ఈ మేరకు తేదీ 01-10-2024 అనగా మంగళవారం మధ్యాహ్నం 12 30 నిమిషాలకు ఫిర్యాదు చేశారు. యువతి సోదరుడు మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు మొయినాబాద్ పోలీస్ శాఖ వారు తెలిపారు.



## రక్తదానం మరొకరికి ప్రాణదానం

**-డాక్టర్. రఘు**




**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 01:** రక్తదానం మరొకరికి ప్రాణదానమని జిల్లా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్. రఘు అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానం మని, రక్త దానం మరొకరి జీవితానికి వెలుగును నింపవచ్చని, సమయానికి రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రాణాపాయ స్థితి ఉన్న వారిని కాపాడడంలో రక్త దాతలు ప్రాణ దాతలుగా నిలుస్తారని అన్నారు.రక్తదానం ఇవ్వడం వల్ల ఎలాంటి నష్టం కానీ ఇబ్బందులు కలగవని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి రమేష్ రెడ్డి,కన్వీనర్ కుమార్, ఆర్ ఎం ఓ లు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ - శశాంక



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ శశాంక సోమవారం సాయంత్రం తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనారోగ్యానికి గురికాకుండా విద్యార్థులు సరైన జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక బద్దంగా చదివితే అనుకున్నా లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. అనంతరం భోజనశాల వంటశాలను పరిశీలించి అక్కడే భోజనం చేసి బస చేశారు. ఉదయం విద్యార్థులతో కలిసి మార్నింగ్ వాక్ చేసి, వాలీబాల్ ను ఆడారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను ఉంచాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, మల్టీజోన్ ఆఫీసర్ రజిని ,ప్రిన్సిపాల్ ఎం విరోధిని, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుడు కె.పి. రవీందర్ రాజు వర్ధంతి సందర్భంగా ఘన నివాలులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**అందోలు, అక్టోబరు01 (ప్రజాజ్యోతి):** తెలంగాణ విద్యార్థి అమరుడు కే.పి. రవీందర్ రాజు 13వ వర్ధంతి సందర్భంగా జోగిపేట పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఘన నివాళి అర్పించారు. ఆంధ్ర పాలకుల నుంచి విముక్తి కోరుతూ మన నీల్లు, మన నిధులు, మన నియామకాలు అంటూ ప్రత్యేక తెలంగాణయే లక్ష్యంగా సాగిన పోరాటంలో ఎందరో అసువులు బాసారు. ఆంధ్ర పాలకుల ఉద్యమ అనచివేతకు నిరసనగా విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేసారు. జోగిపేట ప్రాంతంలో అమరుడు రవిందర్ తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేయడంతో తెలంగాణ ఉద్యమం జోగిపేట ప్రాంతంలో ఉవ్వెత్తున ఎగసిపడిందని, అమరుల త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ సాధ్యపడిందని ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఉద్యమ రోజులకు స్మరించుకున్నారు. మాజీ ఎఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, మొగులయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ పిట్ల లక్ష్మణ్, చందర్ నాయక్, గాజుల అనీల్ కుమార్, పిట్ల అనిల్ లు అమరుడు రవిందర్ రాజుకు ఘన నివాళి అర్పించారు.

# నారాయణఖేడ్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో విద్యార్థులబతుకమ్మ సంబరాలు





**నారాయణఖేడ్, అక్టోబర్ 1 ప్రజాజ్యోతి:** నారాయణఖేడ్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో పాల్గొన్న, స్కూల్ ప్రధానోపాధ్యాయులు,యాదగిరి, అశోకగౌడ్, రాజశేఖర్,మురళీధర్ ,వెంకట్రావు, అంజయ్య, లక్ష్మణరావు, రాజయ్య,అమీర్,గురునాథ్,చంద్రశేఖర్,దాన్సింగ్,కారన్సింగ్, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులతో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, అశ్వయుజ మాస శుద్ధ పాద్యమి, నుండి తొమ్మిది రోజుల పాటు ఈ పండుగ జరుపుకుంటారు. ఈ బతుకమ్మ గౌరీ, లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. ఈ యొక్క పండుగకి అధికారిక పేరు. తెలంగాణ పండుగ పూల పండుగ రాష్ట్రంలో జరుపుకునే పండుగ. రకం గౌరీ దేవి ప్రారంభం, మహాలయ అమావాస్య, ముగింపు దుర్గాష్టమి జరుపుకునే రోజు సెప్టెంబర్ అక్టోబర్ నెలలో ఈ ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు.

# వామ్మో బాబోయ్...చిరుత పులి

**-కద్పల్ శివారులో చిరుత సంచారం రైతుల గుండెల్లో భయాందోళన**

**-అటవీ శాఖ సార్లు జరా చిరుత బారినుండి రైతులను కాపాడండి**

**సిర్గాపూర్ అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ శివారులో చిరుత పులి సంచారం కలకలం లేపుతోంది. మంగళవారం నాడు రోజు మాదిరిగానే కద్పల్ గ్రామానికి చెందిన రైతు బాసిరెడ్డి గారి భద్రారెడ్డి అనే రైతు శివారులోని శానూర్ ఇమామ్ దర్గా సమీపంలో తన పొలానికి వెళు ్తుండగా పులి కనిపించిందని ఆయన తెలిపారు. దారిలో పులి నడిచిన పాదముద్రలు స్పష్టంగా కనిపించాయని తన సెల్ ఫోన్లో ఫోటోలను సైతం బంధించి చూయించారు. రైతులు పంటపొలాలకు, పత్తి చేనులకు, పశువుల కాపర్లు భయాందోళన చెందుతున్నారు. ఇకనైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# బాధితులకు ఆర్థిక సాయం అందజేత





**-మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా**

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 01బీ**

శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,శభాష్ పల్లి గ్రామానికి చెందిన జోడు సాయినాథ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించి తన సొంత నిధులతో 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు,అనంతరం అదే గ్రామానికి చెందిన పడిగే బాబు అనుమానాస్పదంగా చెరువులో పడి మృతి చేందిన విషయం తెలుసుకుని ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి 10000 పది వేయిల రూపాయలు,జోడు వెంకటేష్ అనారోగ్యం తో బాధపడుతున్నందున వారికీ 5000 ఐదు వేయిల రూపాయలు అర్ధిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార్వతీసత్యం,టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చందనబోయిన భిక్షపతి,ఆకుల విజయ్,మారకంటి మధు,ఆకుల శ్రీనివాస్,చందానబోయిన బాలేష్,దాసరి మహేష్,పాండగారి వెంకటేష్,మనోహర్,అరవింద్,షేక్ ఇస్మాయిల్,షేక్ ఉస్మాన్,పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికై శాంతియుత సమ్మె

**-డాక్టర్ నిమ్రా తరుణమ్ కి సమ్మె పత్రం అందజేసిన ఆశా వర్కర్ల**

**కోహెడ,అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కోహెడ మండల అధ్యక్షురాలు దబ్బెడ రజిత ఆధ్వర్యంలో శాంతియుత సమ్మెలో పాల్గొంటామని ఆశా వర్కర్లు సోమవారం డాక్టర్ నిమ్రా తరుణమ్ కు వినతిపత్రం అందజేశారు. ఇరవై ఏళ్లుగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నా.. దోపిడీకి గురవుతున్నా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లకు నిర్ణీత వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, గ్రాట్యుటీ, వైద్యం, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎల్ సీడీసీ, పల్సిపోలియో, కంటి వెలుగు తదితర సర్వేలకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరారు.పల్లె దవాఖానలను శుభ్రం చేయడం, ఆశా కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జాబ్ చార్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యల




పరిష్కారానికి శాంతియుతంగా సమ్మెలో పాల్గొంటున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్‌లు.. రాజమణి, సుజాత, అశ్విని, మమత, విజయ, సునీత, అంజలి, శ్శైలజ, అనిత, మండల కార్యకర్తలు తదితరులున్నారు.

## రాయపోల్ మండల లోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





**-ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి**

**రాయపోల్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి:**

సంస్కృతి సంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేయడం పాఠశాల కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం సాహిత్యాన్ని పరిరక్షించుకోవాలని రాయపోల్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల పరిధిలోని పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంగేడు, గునుగు, చామంతి తోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా తీరొక్క పూవోలే తీసుకువచ్చి పాఠశాలలోనే రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి తయారు చేశారు. తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని,అందులో భాగంగానే చిన్నారి విద్యార్థులకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నేర్పించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో బతుకమ్మ సంబరాలకు సహకరించిన తల్లిదండ్రులకు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటల్లో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను ఆటపాటలతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు, సీఆర్పీలు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పరీక్షల్లో సత్తా చాటిన ఆటో డ్రైవర్ కూతురు

**- మెదక్ జిల్లాలో అత్యుత్తమ మూడో ర్యాంక్**



**అల్లాదుర్గం అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి )**

అల్లాదుర్గం సోమవారం విడుదలైన డీఎస్సీ ఫలితాలలో అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామానికి చెందిన బి. శ్రావణి జిల్లాలోని మూడో ర్యాంక్ సాధించింది .డీఎస్సీ నోటిఫికేషన్ మొదటి ప్రయత్నంలోనే శ్రావణి మూడో ర్యాంకు సాధించడంతో గ్రామస్తులు, బంధువులు అభినందిస్తున్నారు. మండల పరిధిలోని చిల్వేర్ గ్రామానికి చెందిన వీసా నాగయ్య, ఈశ్వరమ్మ ల కూతురైన శ్రావణి చిన్ననాటి నుండి చదువుపై శ్రద్ధతో ఏదో సాధించాలని తపనతో విద్య అభ్యసించారు. . ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న నాగయ్య దంపతులు కూతురును ఉన్నత స్థానంలో చూడాలని చదివిస్తున్నారు. పట్టుదలతో డీఎస్సీ పరీక్షలులో జిల్లాలోనే మూడు ర్యాంక్ సాధించడంతో తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని శ్రావణి నిరూపించారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సిర్గాపూర్ అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని లొంక తండాకు చెందిన నారాయణ ఎస్టి సెల్ అధ్యక్షుడు భవాని మాత మాలా ధరించి పడిపూజ నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు పాటిల్, నాయకుడు పండరి నాయక్, హరి నాయక్, శివాజీ, నరసింహులు, భక్తులు, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెడల్ , ప్రశంసా పత్రం బహుకరించిన స్కూల్ ఫౌండర్



కొడంగల్ అక్టోబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :

–ఇండియన్ టాలెంట్ ఓలంపాడ్ ఎగ్జామ్ లో సత్తా చాటిన నవిన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు.. జాతీయస్థాయిలో స్టేట్ పదో ర్యాంకు సాధించిన రబియా జీనత్. 9%ష్ట్ర% క్లాస్, స్టేట్ 23 ర్యాంక్ సాధించిన విశాల్ మూడో తరగతి, క్లాస్ టఫర్స్ ,శివకుమార్, శరత్ కుమార్, వీరందరికీ స్కూల్ ఫౌండర్ వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష , ఉపాధ్యాయ బృందంతో కలిసి సర్టిఫికెట్స్ ,మరియు గోల్డ్ మెడల్స్ అందజేశారు. అనంతరం స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం జనార్ధన్ , అత్తిఇక్, శకుంతల , నాగేంద్రమ్మ ,మేరాజ్ బేగం, సనా బేగం, ప్రభాకర్ , ఫాతిమా, నాజియా, అరుణ జ్యోతి, సంగీత , అరుణ , సునీత, అస్మిత మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి

యాచారం, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):



ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి తనువు చాలించాడు. మంగళవారం మృతుని భార్య జరుప్ల పద్మ ఫిర్యాదు మేరకు సీఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో నల్లవెల్లి తండాకు చెందిన జరుప్ల భాస్కర్ (35) వృత్తి కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. ఈ క్రమంలో భాస్కర్ గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మానసికంగా మనోధైర్యాన్ని కోల్పోయి గడిచిన చివరి నెల 30న తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

## దసరా సెలవులు 'విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలి'

కల్హేర్ 1అక్టోబర్ ప్రజాజ్యోతి



సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండల కేంద్రం దసరా సెలవుల్లో ఇళ్లలోకి చేరుకున్న విద్యార్థులు చెరువుల కుంతలు. వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు బాధ్యతగా చూసుకోవాలని కల్హేర్ ఎస్ ఐ వెంకటేశం సూచించారు. మైనర్ పిల్లలకి వాహనాలు ఇవ్వకూడదని ప్రమాదం. అన్నారు. సెలవుల్లో ఇంటికి వచ్చిన కొందరు విద్యార్థులు ఎంజాయ్ పేరుతో బయటికి వెళ్లి అనవసరమైన సంఘటనలకు గురి కావద్దని సూచించారు.

# దామగుండం అడవిని కాపాడుకుందాం





–చైతన్య గీతంను విడుదల చేసిన కేటిఆర్

పరిగి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):

దామగుండం అడవి పరిరక్షణ కొరకు అరుణోదయ రాజన్న వారి బృందం రాసి పాడిన పాటను మాజీ మంత్రి కేటీఆర్, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, ఉద్యమకారుడు చెరుకు సుధాకర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, నాగేందర్ గౌడ్, యువ నాయకులు చైతన్య కిరణ్, రాజేంద్ర గౌడ్, జేఎసి చైర్మన్ దేవినొని గుడా వెంకటన్న చేతుల మీదుగా తెలంగాణ భవన్లో మంగళవారం దామగుండం అనే పాటను విడుదల చేశారు. అదేవిధంగా దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్, తెలంగాణ ప్రజా యుద్ధభేరి విమలక్క, సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్ కు దామగుండం అడవిని పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చి ఉద్యమంలో భాగస్వామ్యం కావలసిందిగా వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో, రైతు కూలీ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్, మాజీ ఎంపీపీ మల్లేష్, జేఏసి కోఆర్డినేటర్స్ సునంద బుగ్గన యాదవ్, రామన్న మాదిగ, లక్కం సత్తన్న, సత్యానంద స్వామి, ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్, బియంపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఘాట్యా నాయక్, మాజీ సర్పంచు లక్ష్మయ్య, శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గోవింద నాయక్, సూర్య నాయక్ మాజీ సర్పంచ్ దేవినోనిగూడ బుచ్చన్న, చెన్నయ్య యాదయ్య అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి కితాబు ఇచ్చిన మైనారిటీ నాయకులు

కొడంగల్ అక్టోబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :



చెరువులు, కాలువల పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని మైనార్టీ నాయకులు ఎస్ఎం.గౌసన్, ఆసిఫ్ ఖాన్, సయ్యద్ హమీద్ అలీ, మొహమ్మద్ సిరాజుద్దీన్ అన్నారు. చెరువులు, నాలాలు కబ్జాలు చేయడం వల్ల వర్షపు నీరు ఎటు వెళ్లాలో అర్థం కావటం లేదని, అర్ధ గంట వర్షం పడితేనే హైదరాబాద్ మునిగిపోతుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రత్యామ్నాయం చూయిస్తే బాగుంటుంది. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ను ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతుంటే ఎంఐఎం, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేయడం సరైంది కాదు. ఆనాటి కేసీఆర్? ప్రభుత్వం హైదరాబాద్ వరదల నివారణకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయింది. కానీ, ప్రజాప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగర ప్రజలు మరోసారి ఇలాంటి ప్రకృతి ఆగ్రహనికి గురి కావొద్దని, కబ్జాదారులు చెరబట్టిన మూసీ నదినీ, చెరువులను, కుంటలను, కాలువలను వాళ్ల కబ్జా కోరల నుంచి విడిపించడమే హైడ్రా అనే మహా భూ–యజ్ఞం ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. ముందు రాజకీయ కక్షతో ప్లాన్ చేస్తున్నారనుకున్నాం. కానీ హైడ్రా పనితీరు చూస్తుంటే పక్షపాతం కనిపించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి ప్రజల మద్దతు ఉంది. ఆక్రమణకు గురైన భూమిని తీసుకుని దాన్ని డెవలప్ చేసే విధంగా చేస్తే ఇంకా బాగుంటుంది. హైడ్రాను జిల్లాలకు విస్తరిస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యేలు, మంత్రులు అభివర్ణిస్తున్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గకుండా పార్టీలకు అతీతంగా ఆక్రమణదారులపై చర్యలుంటాయని ఇటీవలే సీఎం స్పష్టం చేయడం జరిగిందన్నారు.

# రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న తాండూర్ మెజిస్ట్రేట్ శివలీల

తాండూరు అక్టోబర్ 1 ప్రజా జ్యోతి:-

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ మాతను తాండూరు మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ శివ లీల దంపతులు దర్శించుకున్నారు. మంగళవారం రోజు మెజిస్ట్రేట్ శివలీల దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ రేణుక ఎల్లమ్మ మాతను సందర్శించుకున్నట్లు స్థానిక దేవాలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి వెల్లడించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పురోహితులచే అభిషేకం నిర్వహించారు. తదుపరి ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి మెజిస్ట్రేట్ దంపతులను సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి పాల్గొన్నారు.



# హంసవాహిని విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**-తెలంగాణ సాంప్రదాయాలను గుర్తించేలా**

**తాండూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి:-**

తాండూర్ పట్టణం సాయిపూర్ లో కొనసాగుతున్న శ్రీ హంస వాహిని విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దసరా పండగకు ముందు అత్యంత పవిత్రంగా భావించి శరన్నవరాత్రి ఉత్సవాలను పరిష్కరించుకొని జరుపుకునే బతుకమ్మ వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. తీరొక్క పూలతో ఏర్పాటుచేసిన బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను గుర్తించేలా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి వెల్లడించారు. మహిళలు, యువతులు ఆనందోత్సవాలతో జరుపుకునే పండుగలలో బతుకమ్మ సంబరాలు ఎంతో ఆదర్శమన్నారు. మంగళవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు, ఆటలతో సంతోషంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :**

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక మాట్లాడుతూ...ఈ బతుకమ్మ పండుగ తెలంగాణలో అతి ముఖ్యమైన పండుగని తంగేడు పూలు మరియు ప్రకృతిలో లభించే అనేక పూలతో బతుకమ్మలు పేర్చుకొని తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టారని ఆమె విద్యార్థులను కొనియాడారు. ఈ కార్యక్రమము జాతీయ సేవా విభాగము మరియు సాంస్కృతిక విభాగము, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్ రాకేశ్ భవాని సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, జాతీయ సేవా విభాగం అధికారులు డాక్టర్ ఎస్ రమేష్ , డాక్టర్ ఏ.రచన, డాక్టర్ సురేఖ, డాక్టర్ మాధవి, డాక్టర్ నీలిమ విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఆటపాటలతో అలరించారు. తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు




నిలయమై, గౌరీదేవికి ప్రతీకగా పూలప్రకృతి పండుగను కళాశాలలో వైభవంగా నిర్వహించారు. అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి






**- చేవెళ్ల ఎస్ఐ సంతోష్ రెడ్డి**

**చేవెళ్ల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చేవెళ్ల ఎస్ఐ సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే బతుకమ్మ సంబరాలు ఎంతో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ఫ్రెషర్స్ డే లాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో మంచి స్నేహపూరితమైన వాతావరణం ఉంటుందన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని నింపి వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకు రావాలన్నారు. సమయపాలన, కార్యదీక్షత వంటి మంచి లక్షణాలు అలవర్చుకొని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆశించారు. ఇంటర్ ఫలితాలలో కళాశాల లో మండల స్థాయి టాపర్స్ కి సన్మానం చేశారు. మొదటి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రాప్ వాక్ సంప్రదాయ ఫ్యూజన్ ఆధునిక నృత్యాలు ఉత్కంఠ భరితమైన ప్రదర్శనలు వినోద కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన బతుకమ్మలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నూతన ఎస్సై సంతోష్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి

**-నోటీసులు జారీ చేసిన పోలీస్ శాఖ**

**-వివరాలు వెల్లడించిన సీఐ సంతోష్ కుమార్**



**తాండూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి:-**

తాండూర్ పట్టణంలో కొనసాగుతున్న వ్యాపార వాణిజ్య సంస్థలు హోటల్స్ , పెట్రోల్ బంకులు,కిరాణా దుకాణలు , మొబైల్, స్వీట్ షాపులు, ఆసుపత్రులు,ఇతర వాణిజ్య సముదాయాల వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలను సంబంధిత నిర్వాహకులు స్వచ్ఛందంగా అమర్చాలని పట్టణ సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్ఫోర్స్ మెంట్ రూల్స్ , 2014 చట్టం ప్రకారం వాణిజ్య వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయా యజమానులకు పోలీసుల ద్వారా నోటీసులు జారీచేశామన్నారు . జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో కొనసాగుతున్న వివిధ వ్యాపార సంస్థలు వాణిజ్య సముదాయాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యాపార సంస్థల వద్దకు వచ్చే ప్రజల భద్రతారీత్య కూడ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. సీసీ కెమెరాలు అమర్చడంతో నేరాల నియంత్రణ, దొంగతనాలు అరికట్టడం కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాదు రోడ్డు ప్రమాదాలు ఇతర నేరాలు జరిగి నప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

# బైపాస్ రోడ్డు పనుల జాప్యంపై ఆరా తీసిన సబ్ కలెక్టర్

**-ఆర్ అండ్ బి,రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం**

**-బైపాస్ రోడ్డు పూర్తి చేసేందుకు చర్యలు**



**తాండూర్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి :-**

తాండూర్ పట్టణ సమీపంలో అర్ధాంతరంగా ఆగిపోయిన బైపాస్ రోడ్డు పనులపై తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ రోడ్లు భవనాల శాఖ అధికారులతో పాటు (ఆర్ యండ్ బి) తాండూర్, యాలాల తహసీల్దార్ల తో పాటు మున్సిపల్ శాఖ కమిషనర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తాండూరు బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణ ప్రాంతాలు కోకట్, రాసూపూర్ , చెంగోల్ , అంతారం గ్రామాలలో ఎందుకు జాప్యం జరుగుతుందని సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. అట్టి పనుల విషయమై తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అంతేగాకుండా తాండూర్ పట్టణంలో చేపట్టాల్సిన రోడ్డు డివైడర్ పనుల విషయంపై పురపాలక శాఖ కమిషనర్ తో చర్చించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి అధికారులతో పాటు రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.